తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | గురువారం-07- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 72 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకపోతే మోదీని గద్దె దించైనా సాధిస్తాం

- పీసీసీ మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చలో ఢిల్లీ కార్యక్రమం
- జంతర్‌మంతర్ వేదికగా కాంగ్రెస్ పోరుబాట
- సీఎం రేవంత్‌రెడ్డి



**న్యూఢిల్లీ: , (తెలంగాణ ముచ్చట్లు)**

ప్రధాన మంత్రి మోదీ, బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పోరుబాట పేరుతో నిర్వహించిన బీసీ ధర్నాలో సీఎం మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లపై గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని చలో దిల్లీ కార్యక్రమం చేపట్టామన్న రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామని చెప్పారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. 2018లో మాజీ సీఎం కేసీఆర్ రిజర్వేషన్లను 50 శాతం మించకుండా చట్టం చేశారని, కొత్త చట్టం చేయాలంటే గత చట్టం గుదిబండగా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కేబినెట్ ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు, విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రానికి పంపినట్లు ఆయన తెలిపారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తూ చేసిన గవర్నమెంట్ ఆర్డినెన్స్‌ను కేంద్రానికి పంపామని 4 నెలలైనా రాష్ట్రపతి ఆమోద ముద్ర పడలేదని సీఎం రేవంత్? పేర్కొన్నారు. మోదీ, బీజేపీ బిల్లులను అడ్డుకుని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారన్న ఆయన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను మోదీ మెడలు వంచి అయినా సాధిస్తామని చెప్పారు. తెలంగాణలో దీక్ష చేస్తే కేవలం రాష్ట్ర పార్టీల మద్దతు మాత్రమే ఉంటుందని ఆశించి దిల్లీలోకి వస్తే ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండి కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయని అన్నారు.

మిగతా 2లో




# ఆ పథకాలకు మీరు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు!

- రేషన్ కార్డు ఆధారంగా పథకాల లబ్ధిదారుల ఎంపిక
- గృహజ్యోతి పథకం.. నెలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్
- మహాలక్ష్మి పథకం.. ₹500 సబ్సీడీతో ఎల్పీజీ సిలిండర్
- కొత్త రేషన్ కార్డుల జారీ.. అపాత్రులకు అవకాశాలు
- ఆదిలాబాద్ జిల్లాలో కొత్త లబ్ధిదారులకు పథకాల వర్తింపు
- దరఖాస్తు ప్రక్రియ.. అవసరమైన పత్రాలు, కేంద్రాలు
- ఉచిత విద్యుత్ కోసం అవసరమైన డాక్యుమెంట్లు

2లో





# నేను ప్రచారం చేసింది బెట్టింగ్ యాప్‌కు కాదు!

- అక్రమ బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ విచారణకు హాజరైన విజయ్ దేవరకొండ
- దాదాపు నాలుగున్నర గంటల పాటు ప్రశ్నించిన అధికారులు
- తాను ప్రభుత్వ అనుమతి ఉన్నవాటినే ప్రచారం చేశానని వెల్లడి
- ఇదే కేసులో ఇప్పటికే నటుడు ప్రకాశ్ రాజ్ విచారణ పూర్తి
- త్వరలో రానా, మంచు లక్ష్మి కూడా విచారణకు హాజరుకానున్న వైనం

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

అక్రమ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించిన కేసులో ప్రముఖ టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయంలో అధికారులు ఆయన్ను సుమారు

మిగతా 2లో





# నిర్మలా సీతారామన్‌కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

- ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయాలని కోరిన మంత్రి
- ఇటీవల 27.5 శాతం నుంచి 16.5 శాతానికి సుంకం తగ్గించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం

**న్యూఢిల్లీ: , (తెలంగాణ ముచ్చట్లు)**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయాలని నిర్మలా సీతారామన్‌ను కోరినట్లు మంత్రి తెలిపారు. ముడి పామాయిల్‌పై 2018లో 44 శాతం ఉన్న దిగుమతి సుంకాన్ని 27 శాతం వరకు తగ్గిస్తూ.. వచ్చారని మంత్రి తుమ్మల వివరించారు. ఇటీవల 27.5 శాతం నుంచి 16.5 శాతానికి సుంకం తగ్గించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సుంకాల తగ్గింపు ప్రభావం తెలంగాణ ఆయిల్ పామ్ రైతులపై తీవ్రంగా పడుతుందని చెప్పుకొచ్చారు. దేశంలో అత్యధికంగా తెలంగాణలో 78,870 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగవుతోందని మంత్రి తుమ్మల తెలిపారు. 56,231 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది మరో 50 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగుకు 18,185 మంది రైతులు ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వివరించారు. తిరిగి 44 శాతం దిగుమతి సుంకం విధించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

# సీఎంపై రాజగోపాల్ రెడ్డి విమర్శలపై స్పందించిన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ


**న్యూఢిల్లీ: , (తెలంగాణ ముచ్చట్లు)**

సీఎం రేవంత్ రెడ్డిపై సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే.. తాజాగా రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని రాజగోపాల్ రెడ్డి విమర్శించడంపై ఉన్న కారణం ఏంటో తెలుసుంటామని మల్లు రవి తెలిపారు.

మిగతా 2లో



# రాష్ట్రంలో కొత్తగా 15 నేషనల్ హైవేలు



- రాబోయే మూడేళ్లలో పూర్తి!
- మొత్తం 1,123 కిలోమీటర్ల మేర నిర్మాణం
- రాబోయే మూడేళ్లలో ఈ పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు
- అంచనా ఖర్చు రూ.33 వేల కోట్లు

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

రాష్ట్రంలో కొత్తగా జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, వంతెనల నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) ప్రణాళికలు రూపొందించింది. మొత్తం 15 నేషనల్ హైవేఎన్‌హెచ్ పనులను చేపట్టనుంది.

మిగతా 2లో

# రౌడీ షీటర్ హత్య కేసును 24 గంటల్లో చేధించిన పోలీసులు

- నలుగురు నిందితుల అరెస్ట్

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

నగరంలోని కూకట్‌పల్లి ఎల్లమ్మబండలో రౌడీషీటర్ హత్య కేసును పోలీసులు 24 గంటల్లో చేధించారు. కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వివరాలను వెల్లడిరచారు.

2లో



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకపోతే మోదీని గద్దె దింపైనా సాధిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మోదీ మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, రామచందర్‌రావు, బండి సంజయ్‌కు ఏమైంది. వందేళ్లుగా ఏ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కులగణన చేయలేదని, దేశవ్యాప్తంగా 70 ఏళ్లలో 300 మందికి పైగా సీఎంలు చేయని సాహసం చేసినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. దేశానికి ఆదర్శంగా నిలబడే, చరిత్రలో నిలిచిపోయే గొప్ప అవకాశం తనకు వచ్చిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం చేసి దిల్లీకి సవాల్ విసిరామని, తమది రిజర్వేషన్లకు అడ్డుపడిన కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపై పోరాటం కాదన్నారు. దిల్లీ మీద, మోదీ మీద కేంద్ర ప్రభుత్వంపై సవాల్ విసురుతున్నామన్నారు. మోదీ మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, రామచందర్‌రావు, బండి సంజయ్‌లకు ఏమైందని, తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగరా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలతో మీకు అవసరం తీరి



పోయిందా? పేరు బంధం తెగిన టీఆర్‌ఎస్ పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా? అని విమర్శలు గుప్పించారు. మోదీతో బీఆర్‌ఎస్ ఎందుకు అంటకాగుతోందిని, బీసీల ధర్నాకు ఎందుకు రాలేదని బీఆర్‌ఎస్‌ను ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. మన దీక్ష బీఆర్‌ఎస్ నేతలకు డ్రామాలా కనిపిస్తోందన్న సీఎం రేవంత్ రెడ్డి ఆయన పేరే డ్రామారావు అని డ్రామా మీ ఇంట్లో, ఒంట్లో, రక్తంలో ఉందని పరోక్షంగా కేటీఆర్?ను విమర్శించారు. మొత్తం కుటుంబమే డ్రామాలు వేస్తుందని, మాకు డ్రామాలు అవసరం లేదని చిత్తశుద్ధి ఉందని అన్నారు. వందేళ్ల సమస్యకు ఏడాదిలో పరిష్కారం చూపామని బీఆర్‌ఎస్ దివాలాకోరు విధానాన్ని వంద మీటర్ల గొయ్యి తీసి పెట్టినా బుద్ధి మారలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీ ఇంట్లో ఒకరు బీసీలకు అనుకూలం మరొకరు వ్యతిరేకమని మరొకరు మధ్యస్తం అని అన్నారు.

బీసీ కోటా బిల్లులు రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు మద్దతు పలికిన ఇండి కూటమి పార్టీలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోరు కేవలం తెలంగాణ కోసమే కాదని, దేశంలోని వెనుకబడిన వర్గాలకు అభివృద్ధి, రాజకీయంలో భాగస్వామ్యం కల్పించడానికి చేస్తున్న సమ్మిళిత పోరాటమని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. బీసీ కోటా బిల్లుపై రాష్ట్రపతి ఇప్పటికైనా నిర్ణయం తీసుకుంటారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# నేను ప్రచారం చేసింది బెట్టింగ్ యాప్‌కు కాదు!

(మొదటి పేజీ తరువాయి)

నాలుగున్నర గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన విజయ్ దేవరకొండ మీడియాతో మాట్లాడుతూ, తాను ప్రచారం చేసింది గేమింగ్ యాప్ కోసమేనని, బెట్టింగ్ యాప్ కోసం కాదని స్పష్టం చేశారు.

ఈడీ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను సమాధానాలు ఇచ్చానని విజయ్ తెలిపారు. "గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌ల మధ్య చాలా తేడా ఉంది. ప్రభుత్వం గుర్తించి, లైసెన్స్ ఇచ్చిన చట్టబద్ధమైన గేమింగ్ యాప్‌ను మాత్రమే నేను ప్రమోట్



చేశాను. ఈ విషయంపై అధికారులు అడిగిన అన్ని వివరాలు, కంపెనీ, ఆర్థిక లావాదేవీల సమాచారం అందించాను. నా వివరణతో వారు సంతృప్తి చెందారు" అని ఆయన అన్నారు. తాను ప్రచారం చేసిన %23 యాప్ కొన్నిచోట్ల ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించగా, "చట్టబద్ధమైన యాప్‌లకు జియోలొకేషన్ లాక్ ఉంటుంది. తెలంగాణలో దాన్ని తెరవాలని ప్రయత్నిస్తే, ఈ ప్రాంతంలో అనుమతి లేదని సందేశం వస్తుంది. ఏ రాష్ట్రాల్లో అనుమతి ఉందో అక్కడే ఆ యాప్ పనిచేస్తుంది" అని విజయ్ వివరించారు. ఏది తప్పు, ఏది ఒప్పు అనేది ప్రభుత్వాలు, కోర్టులు నిర్ణయిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో ఈడీ విచారణ ఎదుర్కొన్న రెండో నటుడు విజయ్ దేవరకొండ. గత నెల 30న నటుడు ప్రకాశ్ రాజ్‌ను అధికారులు ఐదు గంటల పాటు విచారించారు. అయితే, తాను ఒక గేమింగ్ యాప్ కోసం ప్రకటన చేసినప్పటికీ, మనస్సాక్షి అంగీకరించకపోవడంతో ఎలాంటి పారితోషికం తీసుకోలేదని ప్రకాశ్ రాజ్ అధికారులకు తెలిపినట్లు సమాచారం. ఈ కేసులో భాగంగా ఈడీ మొత్తం 29 మంది సినీ ప్రముఖులు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై కేసు నమోదు చేసింది. వీరిలో రానా దగ్గుబాటి, మంచు లక్ష్మికి కూడా నోటీసులు జారీ చేసింది. రానా ఆగస్టు 11న, మంచు లక్ష్మి ఆగస్టు 13న విచారణకు హాజరు కావాల్సి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో నమోదైన పలు ఎఫ్‌ఐఆర్‌ల ఆధారంగా మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది.

# రాష్ట్రంలో కొత్తగా 15 నేషనల్ హైవేలు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకు ఉన్న 12 ఎన్‌హెచ్ పనుల కోసం డీపీఆర్ కన్సల్టెన్సీ కోసం బిడ్‌లను కూడా ఆహ్వానించింది. మరో మూడు పనులకు త్వరలోనే డీపీఆర్ బిడ్‌లను పిలవడానికి సిద్ధమవుతోంది. మొత్తం 1,123 కిలోమీటర్ల మేర జరిగే ఈ పనులకు రూ.33 వేల కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమిక అంచనాలు రూపొందించారు. కన్సల్టెన్సీ సంస్థలు ఇచ్చిన నివేదికల ఆధారంగా త్వరలోనే ఈ ఎన్‌హెచ్ పనులను ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాబోయే మూడేళ్లలో ఈ పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

**`మోర్త్ చేపట్టే ప్రాజెక్టుల ఎన్‌హెచ్‌లు ఇవే :**

జాతీయ రహదారి 167, 167ఎన్‌లో భాగంగా జడ్చర్ల నుంచి కోదాడ వరకు నాలుగు వరుసల రహదారిగా నిర్మాణం, అలాగే మహబూబ్‌నగర్ బైపాస్ రహదారికి ఏర్పాటు. ఎన్‌హెచ్63లో భాగంగా నిజామాబాద్‌జగ్‌దల్‌పూర్ సెక్షన్‌లో రహదారి



పనులతో పాటు అలానే బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారు, బోధన్‌నిజామాబాద్ సెక్షన్ పరిధిలో రోడ్డు విస్తరణ, వంతెనల ఏర్పాటు. ఎన్‌హెచ్765డీలో భాగంగా హైదరాబాద్ ఓఆర్‌ఆర్‌మెదక్ సెక్షన్ మధ్య నాలుగు వరుసల రహదారి, మెదక్ బైపాస్ నిర్మాణం ఎన్‌హెచ్30లో భాగంగా రుద్రంపుర్‌భద్రాచలం సెక్షన్ మధ్య నాలుగు వరుసల రహదారితో పాటు కొత్తగూడెం, పాల్వంచపై బైపాస్ రోడ్డు నిర్మాణం. జాతీయ రహదారి 365, 365బీ, 365బీబీలో భాగంగా నకిరేకల్‌తానంచర్ల సెక్షన్ పరిధిలో రహదారి ఏర్పాటు, బ్రిడ్జి నిర్మాణం పనులు. సుర్యాపేటజనగామ సెక్షన్ మధ్య నాలుగు వరుసల రహదారి ఏర్పాటు, ఖమ్మం నుంచి సత్తుపల్లి మధ్య హైవే నిర్మాణం ఎన్‌హెచ్61లో భాగంగా కల్యాణ్‌నిర్మల్ సెక్షన్‌లో నాలుగు లైన్ల రహదారి ఏర్పాటు ఎన్‌హెచ్563లో భాగంగా ఖమ్మం నుంచి వరంగల్ వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం జాతీయ రహదారి163లో భాగంగా మన్నెగూడరావులపల్లి సెక్షన్ మధ్య నాలుగు లైన్ల రహదారి పనులు, హైదరాబాద్ నుంచి భూపాలపట్నం మధ్య పలు చోట్ల రహదారులు, వంతెనల ఏర్పాటు ఎన్‌హెచ్353సీలో భాగంగా భూపాలపల్లి , పరకాల బైపాస్ రహదారుల నిర్మాణం ఏర్పాటు హైవేపై ప్రయాణించే సమయంలో వాహనంలో ఏమైనా సమస్యలు ఎదురైతే ఏం చేయాలో అర్థం కాదు. ఆ సమయంలో ఎవరికి ఫోన్ చేయాలో తెలియదు. ఆ సమయంలో 1033 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే వెంటనే మీకు పరిష్కారం లభిస్తుంది. రోడ్డు ప్రమాదం జరిగినా, ఆకస్మాత్తుగా హైవేపై వాహనం నిలిచిపోయినా, వాహనంలో ఇంధనం అయిపోయినా, టైరు పంక్చర్ అయినా, వెంటనే టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి. రోడ్డు ప్రమాదం జరిగితే వెంటనే ఘటనాస్థలికి అంబులెన్సు పంపించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలిస్తారు. బాధితులను మెరుగైన చికిత్స అందించేలా చూస్తారు. ప్రమాదం జరిగిన తర్వాత రోడ్డుపై అడ్డంగా వాహనం నిలిచిపోతే క్రేన్ సాయంతో పక్కకి తొలగిస్తారు.

# బీసీ ధర్నాపై హరీశ్‌రావు సెటైర్లు




హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ట్విట్టర్(ఎక్స్) వేదికగా విమర్శలు గుప్పించారు.

మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గేలతో పాటు, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. "మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు. 'మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు 'అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు.




# ఆ పథకాలకు మీరు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు!

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలలో కొన్నింటిని ఇప్పటికే అమలుచేస్తోంది. అయితే వీటిలో కొన్నింటికి రేషన్‌కార్డు ప్రమాణికంగా లబ్ధిదారులను గుర్తిస్తోంది. ఇందులో ముఖ్యంగా గృహజ్యోతి, మహాలక్ష్మి ఫ్రీగ్యాస్ పథకాలు ఉన్నాయి. గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్తు వినియోగించిన లబ్ధిదారులకు జీరో బిల్లు జారీ చేస్తూ ఉచిత విద్యుత్తును అందిస్తోంది. మహాలక్ష్మి పథకం కింద ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షనుదారులకు రూ.500ల సబ్సిడీతో సిలిండర్ అందిస్తోంది. అయితే రేషన్ కార్డులు ఉన్నవారే వీటికి అర్హులు కావడంతో.. రేషన్ కార్డులు లేని చాలా కుటుంబాలు ఈ పథకాలకు అర్హత పొందలేకపోయారు. అయితే వీరికి కూడా ప్రభుత్వ పథకాలను అందించేందుకు ప్రభుత్వ చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే గత కొన్నేళ్లుగా రేషన్ కార్డును లేని కుటుంబాలకు ఇటీవలే ప్రభుత్వం కొత్తరేషన్ కార్డులను జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల లబ్ధిదారుల జాబితాలో ఈ కొత్త రేషన్ కార్డు హోల్డర్స్‌ను చేర్చాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే ఈ రెండు పథకాలకు కొత్త రేషన్ కార్డు హోల్డర్స్ నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నట్టు పేర్కొంది. ఇందులో భాగంగానే ఉమ్మడి ఆదిలాబాద్? జిల్లాలో కొత్త రేషన్ కార్డులు పొందిన వేలాది మంది లబ్ధిదారులకు మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలు వర్తింపజేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. భీంపూర్ మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో కొత్త రేషన్ కార్డు పొందిన లబ్ధిదారుల నుంచి ఉచిత విద్యుత్తు కోసం దరఖాస్తులు సేకరించారు. కొత్త రేషన్ కార్డు పొందిన లబ్ధిదారులు ఆయా పథకాలకు అప్లై చేసుకునేందుకు మీ సమీపంలోని ఎంపీడీవో, మున్సిపల్ ఆఫీసుల్లోని ప్రజాపాలన సేవా కేంద్రాలను సంప్రదించాలి. పథకాలకు కావాల్సిన ధ్రువపత్రాలను తీసుకెళ్లి పథకాలకు అప్లై చేసుకోవాలి. ఉచిత విద్యుత్, కోసం నెలవారీ విద్యుత్తు బిల్లుతో పాటు ప్రజాపాలన రసీదు, కుటుంబసభ్యుల ఆధార్ కార్డు జిరాక్సులను అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది. రూ.500 గ్యాస్ సబ్సిడీ కోసం ప్రజాపాలన కేంద్రంలో 17 అంకెల వినియోగదారు నంబరుతో పాటు గ్యాస్ సిలిండర్ తీసుకునే టైంలో ఇచ్చిన రసీదును తీసుకెళ్లాలి. అయితే గ్యాస్ ఏజెన్సీలో మీకు ఖచ్చితంగా కేవైసీ చేసుకొని ఉండాలి.

# సీఎంపై రాజగోపాల్ రెడ్డి విమర్శలపై స్పందించిన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

నేడు రాజగోపాల్ రెడ్డితో మాట్లాడి వివరాలు తీసుకుంటామని చెప్పారు. రాజగోపాల్ రెడ్డితో మాట్లాడిన తర్వాత ఏం చేయాలనే దానిపై నిర్ణయం ఉటుందని స్పష్టం చేశారు. అన్ని విషయాలపై రాజగోపాల్ రెడ్డి నుంచి త్వరలోనే వివరణ తీసుకుంటామని పేర్కొన్నారు. రెండు రోజులగా బీసీ ధర్నా ఏర్పాట్లలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలను ఎవరు పట్టించుకోకపోయినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని మల్లు రవి తేల్చి చెప్పారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీలో జూనియర్లకు మంత్రిపదవి ఇచ్చి తనను దూరం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని తెలిపారు. ఇకపై తాను ఎంత దూరమైనా వెళ్తానని తేల్చి చెప్పారు. మనసు చంపుకుని బతకడం తన వల్ల కాదన్నారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగానికైనా రెడీ అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.



# రౌడీ షీటర్ హత్య కేసును 24 గంటల్లో చేధించిన పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

కర్ణాటకనుంచి వచ్చి ముషీరాబాద్‌లో నివాసముంటున్న మహబూబ్ (40) స్క్రాప్ దుకాణం నిర్వహిస్తూ దొంగతనం, హత్య సహా 13 కేసుల్లో నిందితుడని తెలిపారు. అతడిపై రౌడీషీట్ కూడా కొనసాగుతోందని వివరించారు. ఐదేండ్ల క్రితం ఎల్లమ్మబండకు చెందిన స్క్రాప్ వ్యాపారి సయ్యద్ ఫాజిల్ (48) వద్ద రూ.11 లక్షలు అప్పు తీసుకున్నాడు. డబ్బులు తిరిగి ఇవ్వాలని పలుసార్లు అడగ్గా చంపుతానని బెదిరించాడు. ఈ నేపథ్యంలో అప్పు ఇచ్చిన ఫాజిల్, అతని మేనల్లుడు సయ్యద్ జహంగీర్(23) మహబూబ్‌ను చంపేందుకు పథకం వేశారు. ఎల్లమ్మబండకు చెందిన ఆటోడ్రైవర్లు షేక్ కరీం (23), షేక్‌అమీర్(23) సహకారం తీసుకుని ప్రణాళిక ప్రకారం మాట్లాడుకుందామని మహబూబ్‌ను మంగళవారం సాయంత్రం ఎల్లమ్మబండలోని గుడ్‌వీల్ హోటల్‌కు పిలిచారు. అందరూ కలిసి టీ తాగుతుండగానే ఒక్కసారి కత్తులతో దాడి చేసి హత్య చేసి పారిపోయారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు బుధవారం నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపామని, హత్యకు ఉపయోగించిన కత్తులు, ఆటో స్వాధీనం చేసుకున్నామని వివరించారు.



# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

- **తెలంగాణ ఆత్మకు శతకోటి వందనాలు ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలే మా మార్గదర్శకం**
- **కార్పొరేటర్ బన్నాల గీత**

**చిల్కానగర్, తెలంగాణ ముచ్చట్లు:**





జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా పని చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్.చిల్కానగర్ చౌరస్తాలో విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ కె జయశంకర్ జయంతిని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆయన చిత్రపటానికి స్థానిక నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అసమానతలను ఎత్తిచూపుతూ, తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ . వలస పాలకుల చెరలో బందీ అయిన తెలంగాణ తల్లి విముక్తి కోసం ఆయన తిరగని ప్రాంతం లేదు.

సమస్త వనరుల సిరుల మాగాణ మైన తెలంగాణ యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని అనుక్షణం పరితపించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కి మార్గదర్శిగా. సమస్త తెలంగాణకు మార్గనిర్దేశకుడిగా ఆయన చేసిన కృషి సదా స్మరణీయం.తెలంగాణ ఆత్మగా నిలిచిన డా. జయశంకర్ చూపిన మార్గంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేశారని ఆయన ఆశయాలే మా ప్రేరణ.

అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజం వేసిన గొప్ప నాయకుడు డా. కె. జయశంకర్ అని ఆయన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కుల కోసం అంకితం చేశారని తుది శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నాయకుడు ఆయన ఆలోచనలు, శాస్త్రీయ విశ్లేషణలు, ఉద్యమ పటిమ, ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆయన పాత్ర అపూర్వమైనది. ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను దేశం మొత్తం ముందుంచిన వ్యక్తి డా. జయశంకర్.

ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, తెలంగాణకు సమగ్ర అభివృద్ధి తీసుకురావడమే ఆయనకు మనము అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రతాపరెడ్డి, జనార్దన్ రెడ్డి , బలరాం మేడ్చల్ జిల్లా సంఘం అధ్యక్షులు కృష్ణమాచారి, చిల్కానగర్ సంఘం అధ్యక్షులు సీతారామ చారి, అశోక్ చారి, ఎండి షఫీ, సదానంద్ చారి , సీతారామ చారి, నరసింహ చారి, లక్ష్మీనారాయణ చారి, నరసింహ చారి, రాజయ్య చారి, బాల చారి, ధనంజయ్ చారి ,అశోక్ ముదిరాజ్, పాండు చారి, బ్రహ్మాచారి, వీరాచారి, తిప్పరి శంకర్, తదితరులు పాలుగొన్నారు.

# చిన్నారుల్లో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు తల్లి పాలు ఉపయోగపడతాయి

- **గర్భిణీలు, బాలింతలు, మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన**
- **ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధా**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**





పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పామిరెడ్డిపల్లి గ్రామంలోని 1వ,2వ అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు బాలింతలు మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధా మాట్లాడుతూ.. చిన్నారుల్లో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు తల్లిపాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. తల్లిపాలలో గల పోషకాల గురించి వివరిస్తూ.. ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్లు, పౌష్టిక ఆహారం గురించి మహిళలకు అవగాహన కల్పించారు. తమ పిల్లల క్షేమం కోసం అంగన్వాడి కేంద్రాల్లో పోష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుధా, ఏఎన్ఎం కౌసల్య, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, సునీత, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, ఆశ వర్కర్లు చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

# కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన యువకుడు నీ అభినందించిన ఎమ్మెల్యే

- **బండారి లక్ష్మారెడ్డి**

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**



నాచారానికి చెందిన మనీష్ యాదవ్ తన కున్న అభిరుచి, ఉత్సహంతో యువ కుడు కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించాడు. మనీష్ యాదవ్ సౌత్ ఆఫ్రికాలోని టాంజానియ దేశం లోని కిలి మంచారో పర్వతన్ని అధిరోహించి జౌర అనిపించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్లో మిగిలిన ఎత్తైన పర్వతాలను అధిరోహిస్తానన్నారు. బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా జాతిపిత జయంతి వేడుక

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సారు జయంతి కార్యక్రమం సత్తుపల్లిలో సృజన సాహితీ సమాఖ్య కార్యాలయంలో జరిగింది. సారు చిత్రపటం వద్ద సృజన సభ్యులు పుష్పాలతో నివాళి ఘటించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ వెనుకబాటు తనానికి గల కారణాలను అన్వేషించి సోదాహరణంగా ప్రపంచానికి తెలిపిన మహనీయుడు జయశంకర్ సారు అని సృజన సభ్యులు గుర్తు చేసుకున్నారు. ఆరు దశాబ్దాలపాటు రాష్ట్ర ఆవశ్యకతను విశ్వవ్యాప్తం చేసిన మహనీయునిగా జయశంకర్ సారు కీర్తి గడించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సృజన అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు గట్టెవాసు, రామకృష్ణలతో పాటు మధుసూదన రాజు, నాగేశ్వరరావు, నరసింహారావు, బాబి, దేవళ్ళ రామకృష్ణ పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్ లోని నియో కన్వెన్షన్ హాల్ లో జరిగిన వివాహం అడ్డాకుల మండల మాజీ జెడ్పిటీసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి కూతురు ఎన్.శ్రీయ రెడ్డి రాఘవేందర్ రెడ్డి, గార్ల వివాహ మహోత్సవ వేడుక శుభ కార్యములో సింగిరెడ్డీ నిరంజన్ రెడ్డీ స్వయంగా పాలుగొని, నూతన వధూవరులకు అక్షింతలు వేసి, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్చర్యాలతో దీవించాలని నూతన దంపతులను మనస్పూర్తిగా దీవించారు. ఈ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ రావుల చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్మశానవాటిక,శాంతినగర్ కమ్యూనిటీ హాల్ నిధులు మంజూరుపత్రాలను అందజేసిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ డివిజన్ ముదిరాజ్ స్మశానవాటికకు శాంతినగర్ అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.15 లక్షలు, ముదిరాజ్ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.31 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు.

ఉప్పల్ ముదిరాజ్ సంఘం సభ్యుల కు, శాంతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశా లతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తు న్నట్టుగా చెప్పారు.అందులో భాగంగానే ఉప్పల్ శాంతినగర్ కమ్యూనిటీ హాల్ , ముదిరాజ్ శ్మశానవాటిక కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు. ఇదే తరహాలో ఉప్పల్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహంకాళి కృష్ణ, ఈగ అంజయ్య ,ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్, ఈగ సంతోష్ ,రాపాక నర్సింగ్, ఈగ బాబు,తలారి వెంకటేష్ ,ఈగ రాజేష్ ,మహంకాళి రాజు, తలారి జహంగీర్, తలారి విజయ్, కుక్కల విజయ్ ,తలారి వినయ్ పాల్గొన్నారు.





# మౌలాలి చౌరస్తా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల

**మౌలాలి, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మౌలాలి చౌరస్తాలో మహమ్మద్ ఉస్మాన్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిడం జరిగింది ఈ కార్యక్రమంలో మౌలాలి బీఆర్ఎస్ నాయకులు వంశీ ముదిరాజ్ ఆదినారాయణ ముదిరాజ్ మారుతి ప్రసాద్ అరవింద్ గౌడ్ దస్తగిరి ఎం ఏ రషీద్ జియా సంజీవ శ్రీధర్ జాహిద్ అలీ తదితరు లు పాల్గొన్నారు.



# సత్యనగర్ కాలనీలో రూ.కోటి 50 లక్షలతో పనులు ప్రారంభం

- **కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,**
- **ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి,**

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్రెడ్డి సహకారంతో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. సత్యానగర్ కాలనీ లో ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.కోటి 50లక్షల నిధులను మంజూరు చేయించి పనులను చేపట్టామన్నారు. ఉప్పల్ డివిజన్ లోని సత్యా నగర్ కాలనీలో నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్డుతో పాటు ఇతర అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ పరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు. డివిజన్లో అండర్గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ. 8 కోట్లతో సూపర్ సక్కర్ అనే యంత్రంతో పూడిక తీత పనులను చేపట్టామని ఈ సందర్భంగా రజితా పరమేశ్వర్రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ తరహా పనులను ఉప్పల్ డివిజన్లోనే చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమం లో సత్యనగర్ కాలనీ అధ్యక్షులు కాటేపల్లి విజయ్ కుమార్,ఉపాధ్యక్షులు కుశంగళ సతీష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ పోగుల సంజీవ్ రెడ్డి, ట్రెజరర్ శివ కుమార్,కుశంగళ వెంకటేష్ ముదిరాజ్, కృష్ణ మోహన్, చంద్ర శేఖర్, శివ రామ్, బీరప్ప, భాను, రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈగ అంజన్న, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,అలుగుల అనీల్ కుమార్, జనగాం రామకృష్ణ,భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు రెండు కంప్యూటర్ల విరాళంగా ఇచ్చిన కల్వ రమణ

**మేడ్చల్, తెలంగాణ ముచ్చట్లు:**






వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తోర్మామిడి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ దిక్సూచి, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థుల కోసం కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం కావున ఇట్టి విషయాన్ని తెలుసుకోని కల్వ రమణ , రెండు కంప్యూటర్లను ఉచితంగా అందించడం జరిగింది.బుధవారం రోజు అంత కంప్యూటర్ యుగం కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థికి కంప్యూటర్ విద్య ముఖ్యం అని భావించి కల్వ రమణ సెట్ రెండు కంప్యూటర్లను విరాళం గా అందించడం జరిగింది. పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎం దేవ్యా నాయక్, ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది ఉమామహేశ్వరి,రేష్మ. రాధ. ఇఫ్టేకర్ అలి. సుగుణమ్మ తోర్మామిడి గ్రామ ప్రజలు,యువకులు విద్యార్థుల తరపున వారికి మన స్ఫూర్తి గా అభినందిస్తూ ధన్యవాదా లు తెలుపుతున్నాము.




# ఆశా వర్కర్ల పెండింగ్ వేతనం వెంటనే విడుదల చేయాలి

- **మల్లాపూర్ అంబేద్కర్ భవన్లో ఆశా వర్కర్ల నిరసన**

**మల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు:**

ఆశా వర్కర్లు పెండింగ్ లో ఉన్న వేతనం వెంటనే విడుదల చేయాలని మేడ్చల్ జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి రేవతి కళ్యాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మల్లాపూర్ లోని అంబేద్కర్ భవన్ లో వేతనం వెంటనే విడుదల చేయాలని ఆశ వర్కర్లు నిరసనతెలిపారు. ఈ సందర్భంగా రేవతి కళ్యాణి మాట్లాడుతూ.వేతనాలుసమయానికి రాకుండా పెండింగ్ లో ఉంచడం వల్లన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకెళుతు న్న మహిళలు, ప్రసూతి సేవలతో పాటు ఆరోగ్య కార్యకలాపాల్లో కీలకంగా పనిచేస్తున్నా, తమ కష్టానికి కనీస వేతనం 18వేలు ఇవ్వకపోగా, ఇచ్చే ఆరకోర వేతనాలు కూడా సమయానికి ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. కరోనా సమయంలో నూ,డెంగ్యూ,మలేరియా సీజన్ లోనూ మేమే ముందుండి పనిచేశాం. అయినా కూడా మాకు కనీస వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం గడిపేస్తోంది. మాకు పని ఉంది, పేరు ఉంది. కానీ వేతనం లేదన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల

- **కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**

**మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు మనం దరికీ ఆదర్శమని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహా జ్ఞాని, తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గౌతమ్ నగర్ లోని జయశంకర్ విగ్రహానికి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాముయాదవ్, బైరు అనిల్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## స్మశాన వాటిక అభివృద్ధి కొరకు కాలనీ వాసులతో కలిసి ప్రారంభించి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

**మౌలాలి, తెలంగాణ ముచ్చట్లు:**

మల్కాజ్గిరి నియోజకవర్గం 138 డివిజన్ లో హనుమాన్ నగర్ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు కాలనీ వాసులతో కలిసి ప్రారంభించి న మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్.బిక్షపతి,నర్మదా,రేఖ,లతా, రేణుక,మాజీ ప్రెసిడెంట్ సాయిబాబు,
ఆర్కే హెచ్ కాలనీ ప్రెసిడెంట్ పోశెట్టి, మల్లారెడ్డి,బండమహేష్ ఇంకా కాలనీ వాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్మశాన వాటిక గురించి ఎంతో కాలంగా అడుగుతుంటే ఎట్టకేలకు 35 లక్షల జిహెచ్ఎంసి నిధులు శాంక్షన్ చేశారని స్మశాన వాటిక పూర్తిగా అభివృద్ధి ఈ నిధులతో చేయడం కష్టమని అందుకే స్మశాన వాటిక సుందరీకరణ కొరకు ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ సహాయం కూడా కోరామని అదే విధంగా కరెంటు డిపార్ట్మెంట్ సహాయం కూడా తీసుకుంటున్నామని ఈ నిధులలో ఆశ రూమ్, టాయిలెట్స్ , వాటిక ప్రహరీ గోడ పెంపు, స్మశాన వాటిక మధ్యలో రోడ్డు ఇంకా జిహెచ్ఎంసి ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ తరఫున మొక్కలు కూర్చునే బల్లలు, ఫుట్ పాత్ ఇవన్నీ ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ చెప్పారు.

## స్మశాన వాటిక అభివృద్ధి కొరకు రూ. 35 లక్షలు నిధులు మంజూరు పనులు ప్రారంభం

- **138 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్**

**మౌలాలి, తెలంగాణ ముచ్చట్లు:**



మల్కాజ్గిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతన్న సహకారంతో హనుమాన్ నగర్ లోని స్మశాన వాటిక అభివృద్ధి కొరకు 35 లక్షలు నిధులు మంజూరు పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా 138 డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి విషయంలో రోడ్ల విషయంలో కానీ, డ్రైనేజీ విషయంలో కానీ, సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో గానీ, అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుల విషయంలో గానీ ఏ విషయంలో అయినా మాజీ ఎమ్మెల్యే దగ్గరికి వెళితే వెంటనే స్పందించి పనులు చేయించడం జరుగుతుంది. ప్రస్తుతం ఈ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు 35 లక్షల ఫండ్స్ ను రిలీజ్ చేయించడం జరిగింది. ఇక్కడ ఉన్న ప్రజలు అందరూ కి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు చెప్పడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకన్న, సలీం, మల్లేష్ ఇర్ఫాన్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పాత కూరగాయల మార్కెట్‌కు రూ.55 లక్షల నిధులు నిధులు మంజూరు

- **ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు మార్కెట్ సభ్యులు**

**చర్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**



ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ లో కుషాయిగూడ పాత కూరగాయల మార్కెట్‌కు మంచి రోజులు రానున్నాయి అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.
సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలసిన కమిటీ సభ్యులు.శిథిలా వస్థకు చేరిన మార్కెట్‌కు కొత్త రూపం ఇచ్చేందుకు రూ.55 లక్షల నిధులు మంజూరు అయ్యాయి.ఈ నిధులతో మార్కెట్‌ను అభివృద్ధి చేయనున్నా రు.నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి మార్కెట్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ ,మార్కెట్ అధ్యక్షులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి,రమేష్ గౌడ్ ,ఎం రాజీ రెడ్డి,బి రవి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల కోచ్ లకు ప్రోత్సాహం అందించండి బొంతు శ్రీదేవి యాదవ్

**చర్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**



జిహెచ్ఎంసి కమిషనరేట్ లో వివిధ జోన్లలో స్పోర్ట్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కోచ్ లకు అండగా నిలవాలని. వారి యొక్క సాధక బాధకాలు కమిషనర్ కి తెలియజేసిన స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు బొంతు శ్రీదేవి యాదవ్ దానికి కమిషనర్ సానుకూలం గా స్పందించి వెంటనే స్పోర్ట్స్ అడిషనల్ కమిషనర్ సుభద్ర కి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.కమిషనర్ కి స్పోర్ట్స్ కోచ్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చిలుక సత్యం సాగర్ ని సన్మానించిన బీసీ సమాజ్..

**మోడల శ్రీనివాస్ సాగర్**

**మేడ్చల్, తెలంగాణ ముచ్చట్లు:**



జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ సంఘం వనపర్తి జిల్లా చైర్మన్ గా చిలుక సత్యం సాగర్ ఎన్నికైన సందర్భంగా మంగళ వారం వనపర్తి లో కలిసి ఘనంగా సన్మానించిన బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్.ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ సమాజంలో ఎక్కడ అక్రమాలు, అన్యాయం జరిగినా.. వ్యక్తులు ఎలాంటి స్థాయిలో ఉన్న నిలదీసి బాధితుల తరఫున పోరాడి వారికి న్యాయం చేసే దిశగా జాతీయ మానవ హక్కులు సామాజిక న్యాయ సంఘం ఎల్లవేళలా కృషి చేయాలని ఆయన కోరారు...

## స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**






స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి బుధవారం ఆవిష్కరించారు. స్థానిక నూతన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనపు కృష్ణచైతన్యతో కలిసి పర్యావరణహితమైన జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించడం జరిగింది.గత ఐదు సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జ్యూట్ బ్యాగులను తయారు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజలకు అందిస్తున్నారు. దీంట్లో భాగంగా ఈ సంవత్సరం కూడా ప్రత్యేకంగా వందలాది జ్యూట్ బ్యాగులను పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేయించి, బుధవారం కలెక్టర్ అనుదీప్ తో ఆవిష్కరించడం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని కోరారు.ప్లాస్టిక్ బ్యాగులతో పర్యావరణానికి, భూమాతకు తీవ్రంగా నష్టం కలుగుతుందని, తద్వారా ప్రజలందరికీ అనారోగ్యం కలుగుతున్నందువల్ల ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించడానికి జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో మా పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా జ్యూట్ బ్యాగులను తయారు చేయించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఆవిష్కరించడానికి బాధ్యతతో కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు అవగాహన పెంచుకోవాలని, ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిషేధించాలని, వాడకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి సంఘం ఆధ్వర్యంలో హీరోషిమా డే సామ్రాజ్యవాద వ్యతిరేక దినోత్సవం

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**




తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూపు ప్రపంచ శాంతి సంఘం ఆధ్వర్యంలో హీరోషిమా డే సందర్భంగా సామ్రాజ్యవాద వ్యతిరేక దినోత్సవం కమలానగర్లో బుధవారం రోజు ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు అధ్యక్షత వహించారు. రెండో ప్రపంచ యుద్ధం ముగింపు దశలో అమెరికా సామ్రాజ్యవాదం తన ఆధిపత్యంకై 1945 ఆగస్టు ఆరవ తేదీ అప్పటికే ఓటమిపాలైన జపాన్ దేశం హిరోషిమా నగరంపై అణుబాంబు వేయడం జరిగింది. 9వ తేదీన నాగసాకి నగరం పై కూడా అణు బాంబులు వేయటం జరిగింది. ఇది పూర్తిగా దుర్భాగము చర్యే కాకుండా లక్షలాదిమంది ప్రజలకు హాని కలిగించిన చరిత్ర అని అన్నారు. ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కోమటి రవి మాట్లాడుతూ ప్రపంచంలో తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవడం కొరకు అణు బాంబులు హీరోషిమా నగరంపై వేసి,మొత్తం నగరాన్ని నేలమట్టం చేసిందని చెప్పారు. వేలాదిమంది ప్రజలు చనిపోవడం జరిగింది. లక్షలాదిమంది క్షతగాత్రులు అయ్యారు. ఇప్పటికీ మిగిలి ఉన్న ప్రజలు అణు ధార్మిక శక్తికి బలై అనేక రోగాలతో పట్టిపీడిస్తున్నాయని చెప్పారు. నేడు అమెరికన్ సామ్రాజ్య వాదం ప్రపంచాన్ని యుద్ధాల్లో ముంచేత్తుతుందని తమ ఆయుధాలు అమ్ముకోవడం కొరకు నిరంతరం యుద్ధాలను పురికొల్పుతుందని చెప్పారు. నేడు భారతదేశాన్ని కూడా దాన్ని ఊబిలోకి తీసుకు వెళ్ళటానికి ప్రయత్నిస్తున్నదని చెప్పారు. అమెరికా సామ్రాజ్య వాదానికి దీటుగా చైనా తన అభివృద్ధిని కొనసాగించి అమెరికాకు చెక్ పెడుతున్నది. ప్రపంచ శాంతిని కాపాడుకోవడం కొరకు అందరూ ఏకమై సామ్రాజ్య వాద దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి ప్రజలందరికీ చేకూర్చే సమాజాన్ని సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో కృష్ణమాచార్యులు, గిరీష్, శారద, జయ ప్రకాష్, భాస్కర్ రావు, చంద్రశేఖర్ తదితరులు ప్రసంగించారు. సామ్రాజ్యవాదం నశించాలి, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, హీరోషిమా, నాగసాకి బాంబుల దాడులలో మరణించిన వారికి నివాళులు అర్పించారు. ఈకార్య క్రమంలో గుంటి లక్ష్మణ్, మంగ, గౌస్య, శారద, భాస్కర్, బాబురావు, చంద్రశేఖర్, కృష్ణమాచార్య లు, భాస్కర్ రావు, ఆర్ఎస్ఆర్ ప్రసాద్, వెంకటేశ్వరరావు, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమతో బిసి రిజర్వేషన్ నిరసనలు

- **రాళ్ల కృష్ణయ్య బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఘనపూర్**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



బీసీలకు 42% రిజర్వేషన్ సాధిస్తామని ఢిల్లీ వెళ్లిన కాంగ్రెస్ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం కపట నాటకాలు ఆడకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించి బిల్లుతో తిరిగి హైదరాబాద్ రావాలని ఘనపూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీ వెళ్లిన పెద్దలను ఒక తెలంగాణ బిసి బిడ్డగా కోరుతున్నాము. తెలంగాణలో 52 శాతం ఉన్న బీసీ జనాభాను దుర్మార్గంగా బీసీలపై అక్కసుతో తప్పుడు సర్వేలతో, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతానికి కుదించడం జరిగింది. కనీసం ఆ 42 శాతాన్ని అయినా ఢిల్లీ నుంచి సాధించుకొని తిరిగి రావాలని కోరుతున్నాము .తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1600 మంది ప్రాణత్యాగాలు చేసి ఢిల్లీలో సైతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మహత్య చేసుకున్న యాదిరెడ్డి లాంటి అమరులను కన్న తెలంగాణ గడ్డ నుంచి ప్రస్తుతం బీసీ బిల్లు కోసం మీరు ఢిల్లీకి వెళ్లారు. అందరి త్యాగాలు చూసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం గౌ,, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తొమ్మిది రోజులు పచ్చి మంచినీళ్లు కూడా ముట్టకుండా ఎంతోమంది తెలంగాణ బిడ్డలు ఆత్మహత్య చేసుకున్న తరుణంలో కేసీఆర్ తన ప్రాణాన్ని కూడా లెక్కచేయకుండా నిరాహార దీక్ష చేయడంతో అప్పటి కేంద్ర మంత్రి చిదంబరం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గా ప్రకటించడం జరిగింది. ఉమ్మడి ఆంధ్ర నాయకుల ఒత్తిడి కి లోనై అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట వెనక్కి తీసుకోవడం జరిగింది. అయినా కేసీఆర్ ఉద్యమాన్ని మొక్కవోని పట్టుదలతో తెలంగాణ కు అనుకూలమైన రాజకీయ పార్టీలతో జేఏసీ ఏర్పాటు చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి కేంద్రంలో ఉన్న జాతీయ పార్టీలను ఇతర రాష్ట్రాల ప్రాంతీయ పార్టీలను ఒప్పించడం జరిగింది. అదే పట్టుదలతో కేసీఆర్ ఢిల్లీ వెళ్లేటప్పుడు ఢిల్లీ నుంచి తిరిగి తెలంగాణ వచ్చుడోలేక కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో ఢిల్లీ వెళ్లి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఆమోద ముద్రతో గల లేకతో హైదరాబాద్ తిరిగి రావడం జరిగింది. ఢిల్లీ నే గడగడలాడించిన తెలంగాణ గడ్డ నుంచి బిసి రిజర్వేషన్ కోసం వెళ్లిన నాయకులు అంతమందిలో ఒక్కరికైనా నిజమైన పట్టుదల బీసీలపై మమకారం బీసీలపై ప్రేమ గౌరవం అభిమానం ఉన్న నాయకుడు ఏ ఒక్కడు ఉన్న నిజమైన బీసీల నాయకులుగా బీసీల రిజర్వేషన్ బిల్లుతో తిరిగి తెలంగాణకు రావాలి. ఇదేది కాకుండా ఇంకా బీసీలను మోసం చేయడం కోసం రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో జంతర్ మంతర్ యాక్షన్ చేసి కాలయాపన చేసి ఎలాంటి సాధన లేకుండా తిరిగి తెలంగాణకు సాధించే శక్తి లేని అసమర్థులుగా తిరిగి రాకుండా బీసీ బిల్లు సాధించుకుని తిరిగి రావాలని తెలంగాణ బిడ్డగా తెలియజేస్తున్నాను అని ఘనపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య ఒక ప్రకటన తెలిపారు.



## సీపీఐ నేత బొల్లోజు అయోధ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం బాధాకరమని ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు యోధుడని, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన నాయకుడన్నారు. పల్లె ప్రజల అభివృద్ధి కోసం పట్టుదలతో పనిచేసిన నాయకుడు అయోధ్య అని ఆయన మృతి వామపక్ష రాజకీయాలకు, ముఖ్యంగా సీపీఐ పార్టీకి తీరనిలోటు అని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించిన బొల్లోజు అయోధ్య ప్రజల మదిలో నిలిచిపోయే నాయకుడని నామ అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరంగా పోరాడిన నాయకుడని కొనియాడారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సీపీఐ నాయకత్వానికి తన ప్రగాఢ సానుభూతిని నామ తెలియజేశారు.



## తల్లాడలో ద్విచక్ర వాహనాలు సీజ్..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తల్లాడలో బుధవారం ఎస్సై వెంకటకృష్ణా ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు.ఈ వాహనాల తనిఖీ ప్రక్రియలో భాగంగా నంబర్ ప్లేట్స్ లేని దాదాపు 51 వాహనాలు పైగా సీజ్ చేసి ,కేసు నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు ముఖ్యంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని, లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై. వెంకటేష్, సిబ్బంది ఉన్నారు.

## బిగ్ యూత్ అసోసియేషన్ పలహార బండి ఊరేగింపు

**గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్**

**మల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ నియోజకవర్గం లో మల్లాపూర్ డివిజన్ బీరప్ప గడ్డ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అమ్మవారి పలహార బండి ఊరేగింపు కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ,కాంగ్రెస్ నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.



## జాతీయ మానవ హక్కులు , సామాజిక న్యాయ సంఘం వనపర్తి జిల్లా చైర్మన్ గా చిలుక సత్యం సాగర్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

జాతీయ మానవ హక్కులు ,సామాజిక న్యాయ సంఘం వనపర్తి జిల్లా చైర్మన్ గా చిలుక సత్యం సాగర్ ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికైన సందర్భంగా సత్యం సాగర్ ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యం సాగర్ మాట్లాడుతూ.. మానవ హక్కుల సామాజిక న్యాయ సంఘం జాతీయ అధ్యక్షులు నాపై నమ్మకం ఉంచి నన్ను వనపర్తి జిల్లా చైర్మన్ గా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ పదవి నాకు మరింత బాధ్యత పెంచినదని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో నా వంతు కృషిని మరింతగా కొనసాగిస్తానని తెలియజేశారు.సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినా, వ్యక్తులు ఎలాంటి స్థాయిలో ఉన్న నిలదీసి బాధితుల తరఫున పోరాడి వారికి న్యాయం చేసే దిశగా జాతీయ మానవ హక్కులు సామాజిక న్యాయ సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలియజేశారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# లోక్‌సభలో సింగరేణిపై గళమెత్తిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య




**న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు:**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) కార్యకలాపాలు, నియామకాల్లో పారదర్శకత, ఎస్సీ అభ్యర్థులకు న్యాయం, వరంగల్ ప్రాంతంలో విస్తరణపై ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నల వర్షం కురిపించారు. బుధవారం నాడు పార్లమెంట్ లో జరిగిన సమావేశంలో ఈ అంశాలపై ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

ఈ ప్రశ్నలకు బదులుగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పందిస్తూ, 2020 నుండి 2025 మధ్య వరంగల్ జిల్లాలో 1,136 మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, "సింగరేణి సంస్థ ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభించడమే కాకుండా, ఎస్సీ వర్గానికి న్యాయం జరగాలి. నియామకాల్లో పూర్తిస్థాయి పారదర్శకత ఉండాలి," అని పేర్కొన్నారు. అలాగే, వరంగల్ జిల్లాలో సింగరేణి విస్తరణకు కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, తద్వారా స్థానిక అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. విస్తరణ ద్వారా యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు.





# వరంగల్ ఆలయాల అభివృద్ధికి కేంద్రం హామీ

- కడియం కావ్య నేతృత్వంలో ఎంపీ, ఎమ్మెల్యేల విజ్ఞప్తి

**న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు:**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాల అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాన్ని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె.ఆర్. నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్యలు కలిసి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో ఆలయాల పునరుద్ధరణ, వారసత్వ సంపద పరిరక్షణపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. కాకతీయుల సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ అనివార్యమని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు. పునరుద్ధరణతో పాటు పర్యాటక సదుపాయాల వృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉన్నదని వివరించారు.

**వినతిపత్రంలో పేర్కొన్న అంశాలు:**

- **వేయి స్తంభాల ఆలయం: కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్ఠాపన, పార్కింగ్, శౌచాలయాల అభివృద్ధికి ₹75 కోట్లు**
- **శ్రీ భద్రకాళి ఆలయం: మహా మండప పునర్నిర్మాణం, పర్యాటక సదుపాయాల కోసం ₹100 కోట్లు**
- **చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం (తెలంగాణ తిరుపతి): వసతి గదులు, కొండపై రవాణా మార్గానికి ₹9.97 కోట్లు**
- **నపాక ఆలయం, కోటగుళ్లు, రెడ్డి గుడి (భూపాలపల్లి జిల్లా): శిలలపై నిర్మిత ఆలయాల పునరుద్ధరణకు నిధుల కేటాయింపు**
- **వరంగల్ కోట పరిధిలోని 14 ఆలయాలు: పునరుద్ధరణ పనుల నిమిత్తం నిధుల కేటాయింపు**

**మొత్తం నిధుల అంచనా: ₹185 కోట్లు**

ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. ప్రసాద్ పథకం కింద వరంగల్ చారిత్రక ఆలయాలను చేర్చాలని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలకు షీ టీమ్స్ అండ

## రాచకొండ సిపి జి.సుధీర్ బాబు, ఐపిఎస్

**మేడ్చల్ మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:**





మహిళలకు షీ టీమ్స్ అండ రాచకొండ సిపి జి.సుధీర్ బాబు, ఐపిఎస్.పదిహేను రోజుల్లో 187 మంది పోకిరీలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్:

బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు,ఐపిఎస్. తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడించే, వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానం లో హాజరు పరుస్తూ.., వారిని,వారి తల్లి దండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని అన్నారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు బుధవారం రోజు రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 187 (మేజర్స్80 ,మైనర్స్107) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి ఎల్‌బి నగర్ సిపి క్యాంప్ ఆఫీస్ (ఉమెన్ సేఫ్టీ ఆఫీసు)లో, కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల తేదీ 16 నుండి 31 తేదీ వరకు 217 పిర్యాదులు అందినాయని,

**అందిన ఫిర్యాదులలో..,**

ఫోన్ల ద్వారా వేదించినవి 36 , సోషల్ మీడియా గ్రూప్ ద్వారా వేదించినవి82 , నేరుగా వేదించినవి - 99.

వాటిలో క్రిమినల్ కేసులు4, పెట్టి కేసులు53, మరియు 133 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి. ఉషారాణి తెలిపారు.

**ముఖ్యమైన కేసులు కొన్ని,**

ప్రేమ, పెళ్లి పేరుతో వేదిస్తున్న వ్యక్తి అరెస్టు :షీ టీమ్ కి అందిన పిర్యాదు మేరకు, కార్పొరేట్ కంపెనీ లో పని చేస్తున్న ఒక యువతికి అదే కంపెనీ లో పనిచేస్తున్న ఒక వ్యక్తితో పరిచయం ఏర్పడినది. ఆ వ్యక్తి ఆమెను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని ఆమెను వేదించాడు, ఒక వేల ఒప్పుకోకపోతే ఆమె వ్యక్తిగత ఫోటోలను మర్ఫింగ్ చేసి అందరికీ పంపిస్తానని బెదిరించాడు. ఇట్టి విషయమై సదరు యువతి షీ టీమ్ ని సంప్రదించగ నిందితుణ్ణి ని అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్టు చేయడమైనది.

మహిళను వేదిస్తున్న వ్యక్తి అరెస్టు: అందిన పిర్యాదు మేరకు ఒక మహిళకు అదే ప్రాంతంలో నివసించే నిందితుడి తో పరిచయం ఏర్పడినది. తరచుగా ఆమెతో మాట్లాడుతుండేవాడు. తరువాత ఆమెకు ఫోన్లు చేస్తూ, ఇబ్బంది కరంగా మాట్లాడుతూ, ఆమెతో అసభ్యంగా మాట్లాడుతూ, మానసికంగా వేధిస్తున్నాడు. ఆమె ఫోన్ మాట్లాడకపోతే పని చేసే దగ్గరికి వచ్చి గొడవ చేస్తానని బెదిరించాడు. దీంతో బాదితురాలు ఇట్టి విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపడమైనది. యువతిని వేదిస్తున్న వ్యక్తి అరెస్టు: అందిన పిర్యాదు మేరకు ఒక ఒక యువతి డిగ్రీ కాలేజీ లో చదువుతుంది. ఆమె ఉండే ప్రాంతంలో నివసించే నిందితుడి తో పరిచయం ఏర్పడినది. తరచుగా ఆమెతో మాట్లాడుతుండేవాడు. అతనిని ప్రేమించాలని, లేదంటే ఫోటోలు మర్ఫింగ్ చేసి అందరకి పంపుతాను అని బెదిరించేవాడు. అంతే కాకుండా ఆమె చదివే కాలేజీకి వెళ్ళి , ఆమె ఫోన్ మాట్లాడకపోతే కాలేజీ దగ్గరికి వచ్చి అందరిముందు నివ్వు ప్రేమించట్లేదాని గొడవ చేస్తానని బెదిరించాడు. దీంతో బాదితురాలు ఇట్టి విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపడమైనది.

బస్ స్టాండ్ లో న్యూసెన్స్ పోకిరీలు అరెస్టు: భువనగిరి బస్ స్టాండ్ వద్ద న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్ భువనగిరి అక్కడికి చేరుకొని న్యూసెన్స్ చేస్తున్నా యువకుడిని అదుపులోకి తీసుకొని అతని పై భువనగిరి పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

**అవగాహన కార్యక్రమాలు :**

గత నెల తేదీ 16 నుండి 31 తేదీ వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 66 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 12110 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు, నేరాలు మరియు జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది.

**మెట్రో-రైల్ డెకాయ్ఆపరేషన్స్:** రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, మహిళా కంపార్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (5) మంది పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అదికారుల ద్వారా ఫైన్ వేయించడం జరిగింది.

మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్ ని, రాచకొండ వాట్సప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ఆ ప్రాంత షీ టీమ్ అధికారుల నంబర్లు, భువనగిరి 8712662598, చౌటుప్పల్ 8712662599, ఇబ్రహీంపట్టణ 8712662600, కుషాయిగూడ 8712662601, ఎల్బీనగర్8712662602, మహేశ్వరం 8712665299, మల్కాజ్గిరి 8712662603, వనస్థలిపురం8712662604, యాదాద్రి 8712665300 లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి. ఉషా రాణి,ఇన్స్పెక్టర్ ఎం.ముని, జె.హనుమంతు జి. అంజయ్య, అడ్మిన్ ఎస్ఐ రాజు మరియు షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# అన్నవస్త్రాలు కావాలి – అన్వాయుదాలు కాదు

- విశ్రాంత అటవీ అధికారి కాజీపేట పురుషోత్తం

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**





ధర్మసాగర్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల వార్షిక సభ మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. "ప్రపంచ శాంతి కోసం శాస్త్ర విజ్ఞానం" అనే అంశంపై జరిగిన ఈ సదస్సుకు ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షత వహించగా, విశ్రాంత అటవీ అధికారి కాజీపేట పురుషోత్తం ముఖ్య అతిథిగా హాజరై ముఖ్య వక్తగా మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "హిరోషిమా, నాగసాకిలపై జరిగిన అన్వాయుద్ధ దాడులు మానవ చరిత్రలోనే అత్యంత విషాదకర ఘటనలు. వేలాది మంది అమాయకుల ప్రాణాలు పోయాయి. మానవ సమాజానికి అవసరమైనది అన్నవస్త్రాలు, జీవన భద్రత. అన్వాయిదాలు కాదు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం మానవ సంక్షేమానికి, శాంతికి ఉపయోగపడాలి కానీ వినాశనానికి ఉపయోగపడకూడదు," అని అన్నారు.

సదస్సులో విద్యార్థులు కవితలు, ఉపన్యాసాల ద్వారా ప్రపంచ శాంతిపై తమ ఆలోచనలను చక్కగా వెలిబుచ్చారు. శాస్త్రం మానవాళికి ఉపయోగపడే మార్గాన్ని అనుసరించాలన్న భావనను వివరిస్తూ, శాంతి పట్ల తమ కట్టుబాటును ప్రకటించారు. సదస్సు సమన్వయకర్త సురేష్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు, జన విజ్ఞాన వేదిక ధర్మసాగర్ మండల శాఖ గత సంవత్సరం నిర్వహించిన శాస్త్రీయ కార్యక్రమాలపై నివేదికను సమర్పించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు కవితా దేవి మాట్లాడుతూ, "ఇలాంటి శాస్త్రీయ సదస్సులు బాల్య దశ నుంచే విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృష్టిని పెంపొందిస్తాయి," అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, కిరణ్మయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు పెంచాలని డిమాండ్

- హసన్పర్తిలో జిల్లా మహాసభకు సిద్ధమైన ఎంపిఆర్ఎస్

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**



వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, బీడీ, గీత కార్మికులకు అందిస్తున్న పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 7న హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం చింతగట్టులోని ఎంటిఆర్ గార్డెన్‌లో జిల్లా స్థాయి మహాసభ నిర్వహించనున్నట్లు ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి, ఎంపిఆర్ఎస్ మండల ఇంచార్జ్ గంగారపు శ్రీనివాస్ మాదిగ తెలిపారు.

ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఎంపిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో సమావేశం నిర్వహించగా, ఎంపిఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు ఎర్ర రవీందర్ మాదిగ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన గంగారపు శ్రీనివాస్ మాదిగ, "కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీగా ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా పింఛన్లు పెంచుతామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు నెలకు ₹4,000, చేయూత పింఛన్ పొందే వికలాంగులకు ₹6,000 చెల్లిస్తామని చెప్పి ఓట్లు వేటాడిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి 20 నెలలైనా ఒక్క రూపాయి పెంచలేదు. పైగా నాలుగు నెలల పింఛన్లు ఆపేశారు," అంటూ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆందోళనల దిశగా ముందడుగు**

పెన్షన్ల పెంపు కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పింఛన్ దారులను ఐక్యపరచి ఉద్యమం ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 13న 'చలో హైదరాబాద్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. దీనికి పుర్వాభ్యాసంగా ఈ నెల 7న జరగనున్న జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

**విజయవంతం చేయాలని పిలుపు**

హనుమకొండ జిల్లాలోని 14 మండలాల పరిధిలోని ప్రతి గ్రామం నుండి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, బీడీ, గీత కార్మికులు పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పుట్ట ప్రశాంత్ మాదిగ (ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకుడు), సింగారపు పవన్ మాదిగ (ఎంఆర్‌పీఎస్ మండల ఉపాధ్యక్షుడు), బొల్లెపాక పోచయ్య, బొల్లెపాక కొమురయ్య, శివరాత్రి సారయ్య, పట్ల యాదగిరి, నల్ల రమేష్, పెసరు పోషయ్య, ఎర్ర జనార్ధన్, పట్ల ఎల్లయ్య, ఆమంచ రామలింగం, ఎర్ర యాదగిరి, ఎర్ర యాదయ్య, పట్ల పోచయ్య, నాగబెల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే పరితపించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



ఖమ్మం మయూర్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద బుధవారం తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు ఆయన ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం,జార్ఖండ్ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ప్రతి నెల 25,000 రూపాయల పెన్షన్, ఉచిత రైల్వే మరియు బస్సు ప్రయాణం , సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . తెలంగాణ తొలి ఉద్యమ సమయంలో నాటి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన పోరాటపటిమ నేటితరం నాయకులకు , ప్రజానీకానికి ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు . ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ , ముల్కీ నాన్ ముల్కీ అనే నినాదాలతో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర లక్షలాదిమంది తెలంగాణ ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు . మహా మేధావి అయిన ఆచార్య జయశంకర్ సార్ కు ఇవే మా ఘన నివాళులని అన్నారు . ఈ కార్యక్రమంలో డోకుపర్తి సుబ్బారావు , పగడాల నరేందర్ , బచ్చల పద్మాచారి , జడల వెంకటేశ్వరావు , లింగనబోయిన సతీష్ , గట్టు మోహన్ రావు , పసుపులేటి కృష్ణమూర్తి , అజ్మీరా వీరన్న , ఎస్.డి.బురాన్ , ఆసిఫ్ , బనోత్ రమేష్, అల్లిక సంతోష్‌యాదవ్ , పెళ్ళూరు విజయ్ కుమార్ , రెడ్డబోయిన వరలక్ష్మి , కొరివి ధనలక్ష్మి , కామణి అనంత లక్ష్మి , ధనలక్ష్మి , స్వరూప , కమలమ్మ , వీరభద్రం , భుక్య శ్రీనివాస్ నాయక్ , రాజేష్ , గోవింద్ , బిక్షపతి తదితరులు పాల్గొన్నారు .

# పాలస్తీనపై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధోన్మదాని వ్యతిరేకించండి.

- నేడు ఖమ్మంలో జరిగే పాలస్తీనా సంఘీభావ భారీ ర్యాలీలో పాల్గొనండి.

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



పాలస్తీనపై అమెరికా అండతో ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధోన్మదాని నరమేధని ప్రజాస్వామ్యవాదులందరు వ్యతిరేకించాలని,ఆగస్టు 7న ఖమ్మంలో జరిగే పాలస్తీనా సంఘీభావ భారీ ర్యాలీలో ప్రజలందరు పాల్గొనలని జమాత్ ఏ ఇస్లామి హింద్ మరియు జమాత్ ఏ ఉలేమా హింద్ నాయకులు పిలుపునిచ్చారు.

వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి అమెరికా అండతో ఇజ్రాయెల్ పాలస్తీనాపై యుదోన్మదాని నరమేధని కొనసాగిస్తుందని, యుద్ధంలో ఇప్పటికే సుమారు 60 వేలమంది చనిపోయారని ఆయన అన్నారు.చివరికి యుద్ధ నీతిని మర్చిపోయి పాఠశాలలపై, హాస్పిటల్ లపై బాబులు వేస్తున్నారని, చిన్నపిల్లలు సుమారు 20 వేలమంది చనిపోయారనీ వారుఆవేదన వ్యక్తం చేశారు.చిన్నారులు ఆకలితో అలమటిస్తున్నారని,త్రాగడానికి నీళ్ళు లేక చనిపోతున్నారని పాలస్తీనా అందరి హృదయాలను కదిలించే హృదయ విదారకరంగా మారిందని అన్నారు. పాలస్తీనపై అమెరికా అండతో ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధోన్మదాని నరమేధని ప్రజాస్వామ్యవాదులందరు వ్యతిరేకించాలని,ఆగస్టు 7న ఖమ్మంలో జరిగే పాలస్తీనా సంఘీభావ భారీ ర్యాలీలో ప్రజలందరు పాల్గొనలనీ పిలుపునిచ్చారు. ర్యాలీ పోస్టర్ ను రిలీజ్ చేసరు. ఇందులో జమాత్ ఏ ఇస్లామి హింద్ నాయకులు మొహమ్మద్ ఇలియాస్ ఇలియాస్, జైనుల్ పాషా, అబ్దుల్ సమీ జమాత్ ఉలేమా హింద్ నాయకులు మౌలానా సయీద్ అహ్మద్ కాశ్మీ, హఫీజ్ ఉస్మాన్, హఫీజ్ ఫజల్ పాల్గొనారు

గురువారం-07- ఆగస్టు 2025

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# వేలేరు మండలంలోని పలు గ్రామాల్లో...
# "ఇంటింటికీ కేసీఆర్ పథకాలు"

◆ **మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ రాజయ్య**

**వేలేరు,తెలంగాణ ముచ్చట్లు:**

"ఊరూరికి బీఆర్ఎస్ సంక్షేమాలు - ఇంటింటికీ కేసీఆర్ పథకాలు" పేరుతో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ప్రజాసంపర్క కార్యక్రమం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సుదీర్ఘంగా కొనసాగుతోంది. వేలేరు మండలంలోని మద్దెలగూడెం, పీచర, శాలపల్లి, గొల్లకిష్టపల్లి, వేలేరు గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే వేలేరు ప్రత్యేక మండలంగా ఏర్పడింది. మండలంలో ఎత్తైన ప్రాంతాలకూ నీరు అందేలా రూ.104 కోట్లతో పథకాలు మంజూరయ్యాయి. ఈ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఇది



బీఆర్ఎస్ సంకల్ప బలానికి నిదర్శనం" అని అన్నారు.

తద్వారా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు చేసిన ఆయన, "రైతులకు ఉచిత విద్యుత్, పెన్షన్ల పెంపు వంటి హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేకపోయింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నిలిపివేయడం విద్యార్థుల పట్ల అన్యాయం. రైతు బంధును ఓట్లకే పరిమితం చేయడం బాధాకరం" అని పేర్కొన్నారు.

కడియం శ్రీహరి పార్టీ మార్పుపై స్పందించిన రాజయ్య, "సుప్రీంకోర్టు తీర్పు ఆయనకు చెంపపెట్టు లాంటిది. వాడుకున్న పార్టీకి వెన్నుపోటు పెట్టి, స్వార్థ రాజకీయం చేయడం ప్రజాస్వామ్యానికి మోసం. నిజమైన నాయకుడైతే తక్షణమే రాజీనామా చేసి ప్రజల ముందుకు రావాలి" అని విమర్శించారు.

"తెదేపా, బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్,మూడు పార్టీల మార్పు నేత రాజకీయ నైతికతను ప్రశ్నించేలా ఉంది. ఇది వ్యక్తిగతమే కాదు, ప్రజల విశ్వాసాన్ని ద్రోహించడమే," అని అన్నారు.

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ తీరుపైనా ఆయన గళమెత్తారు. "రైతు బంధు ఇప్పుడు ఓట్లకు ముందు మాయలుగా వస్తోంది. గతంలో మాత్రం అవసరానికే వచ్చేది. రైతుల నమ్మకాన్ని వంచిస్తోంది. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు 50 సార్లు ఢిల్లీకి వెళ్లారు, అది తెలంగాణ హక్కుల కోసం కాదు,ఢిల్లీ పెద్దల కప్పం కోసం. ఇది రాష్ట్ర గౌరవాన్ని తగ్గించేదిగా ఉంది" అని విమర్శించారు."రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యం. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి. కాంగ్రెస్ వైఫల్యాలను స్పష్టంగా తెలియజేయాలి. ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలి" అని పిలుపునిచ్చారు.



## టిడబ్ల్యూజేఏ జర్నలిస్టులకు మీడియా అకాడమీ చైర్మన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లిలోని అకాడమీ భవనంలో జర్నలిస్టుల కోసం నిర్వహించిన రెండు రోజుల శిక్షణ తరగతులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ ప్రత్యేక కృషితో ఈ శిక్షణ తరగతులు నిర్వహించబడ్డాయి.

శిక్షణ ముగింపు సందర్భంగా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి టిడబ్ల్యూజేఏ జర్నలిస్టులకు సర్టిఫికెట్లు అందించారు. లావుడియా రాజు నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, గుగులోతు హుస్సేన్ నాయక్, భూక్య శ్రవణ్ కుమార్, భూక్య సిద్ధు నాయక్, బాదావత్ ప్రవీణ్ కుమార్ లకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్ మరియు ఆయన బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





# తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించిన ఐజేయు జిల్లాఅధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తల్లాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి బహుదూర్, దేవబత్తిని సీతా రాములను టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు, వైరా ఎస్సై రామారావు, తల్లాడ తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సురేష్ బాబు సన్మానించారు. బుధవారం తల్లాడ లోని ఆర్.బి గార్డెన్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు గౌరవ అధ్యక్షులు టీకే ప్రసన్నన్ కమిటీ బాధ్యులను శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గొడ్ల బాబురావు, ఇటికల చలపతి గౌడ్, ఇస్నేపల్లి శ్రీనివాస్, ఇనపనూరు కుటుంబరావు, నారపోగు ప్రసాద్, జి నరసింహారావు, గొల్లమందల ప్రేమ్ కుమార్, కొత్తపల్లి విజయ్, కాంపాటి రవి, బానోతు నరేష్, రేగళ్ల శ్రీను, బోనాసీ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలను కలిసిన అడపా అనిల్ చౌదరి..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సత్తుపల్లి, పాలకుర్తి ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, యశస్విని రెడ్డిలను కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా యువజన విభాగం నాయకులు, యువ నేత అడపా అనిల్ చౌదరి కలిశారు. బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వారిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యేలను ఆయన కలిసి కొద్దిసేపు చర్చించారు. అనంతరం అనిల్ చౌదరి మాట్లాడుతూ రాజకీయంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనకెంతో ఇష్టమైన



నాయకుడని పేర్కొన్నారు. మంత్రితో పాటు ఎమ్మెల్యేలను కలవడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన కోరారు.






# కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోవడంపై బాధాకరం

◆ **భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి**

**హన్మకొండ తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల సిద్దిపేటలో నిర్వహించిన మహా ర్యాలీ అనంతరం మహాసభ అత్యంత ఘనంగా జరగింది. ఈ సభకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని పలు మార్లు ఆహ్వానించినప్పటికీ, చివరిదాకా హాజరవుతానని మాట ఇచ్చిన ఆయన, అనివార్య కారణాల వల్ల రాలేకపోవడం కార్మిక లోకాన్ని నిరుత్సాహానికి గురిచేసింది.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి మాట్లాడుతూ, "మా డిమాండ్లు న్యాయమైనవే. మంత్రి హాజరయ్యి కార్మికుల సమస్యలు ప్రత్యక్షంగా విన్నట్లయితే ఈ న్యాయం త్వరగా జరిగేది. స్థానిక నాయకులు మాత్రం మద్దతుగా స్పందించారు. మా డిమాండ్లను కార్మిక మంత్రికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పటి వరకూ ప్రభుత్వ వైపు నుంచి ఎలాంటి ప్రకటనలు రాకపోవడం, కనీసం స్పందన కూడ లేకపోవడం బాధాకరం," అని పేర్కొన్నారు.

ఇప్పటికీ స్పందన లేకపోతే, రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను తక్కువ అంచనా వేస్తోందని స్పష్టం చేస్తూ, అవసరమైతే హైదరాబాద్ నడిబొడ్డులో రాస్తారోకో, ధర్నాలతో తమ శక్తిని చాటతామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లపై నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి, కార్మికశాఖ మంత్రిని నల్ల స్వామి కోరారు.

**కార్మికుల ప్రధాన డిమాండ్లు:**

1.55 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

2.కార్మికులకు జారీ చేసే కార్డులు శాశ్వత కాలం వర్తించేలా చేయాలి.

3.ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికునికి ₹10 లక్షల ఆర్థిక సాయం అందించాలి.

4.సహజ మరణం చెందిన కార్మికునికి ₹2 లక్షల ఆర్థిక సాయం కల్పించాలి.

5.కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ స్థానానికి భవన నిర్మాణ రంగానికి చెందిన కార్మికుడినే నియమించాలి.

కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కార్మికులు కోరుతున్నారు. లేకపోతే తీవ్ర రూపంలో తమ నిరసన ప్రదర్శనలు ప్రారంభిస్తామని హెచ్చరిస్తున్నారు.

# పేద ఆర్యవైశ్యుడు కేశ కార్తీక్ దహన ఖర్చులకు ఆర్థిక సాయం..

**భౌతికకాయాన్ని అన్నం ఫౌండేషన్కు అప్పగించిన ఆర్యవైశ్య పెద్దలు..**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కేశ కార్తీక్ దహన ఖర్చులకువైరా ఆర్యవైశ్య మహాసభ దాన ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు.. కేశ కార్తీక్ మృతి చెందిన వార్త తెలియగానే ఆర్యవైశ్య పెద్దలు వనమావిశ్వేశ్వరరావు నూకల శ్రీనివాసరావును సంప్రదించగా అన్నం ఫౌండేషన్ కు భౌతికకాయాన్ని అప్పగించారు.. వైరా ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వైరా ఆర్యవైశ్య మహాసభ . బాధ్యులు కుటుంబ సభ్యులు కేశ కోటేశ్వరికి 5వేలు రూపాయలు, అదే విధంగా కొత్తూరు



వెంకటరమణ మరో వెయ్యి రూపాయలు మొత్తం 6వేలు నగదును దహన ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు.. యండ్రపూడి శివ శంకర్,తెల్లకుల్లా సందీప్,ఇమ్మడిశెట్టి కృష్ణారావు,లక్ష్మయ్య,, కొత్తూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# ఆచార్య జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

◆ **మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయనను స్మరించుకుంటూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఘన నివాళ్లు అర్పించారు అ మేరకు బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమైనవిగా ఎప్పటికీ నిలుస్తాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన సేవలకు గౌరవంగా ఒక విశ్వవిద్యాలయానికి, ఒక జిల్లాకు ఆచార్య జయశంకర్ పేరు పెట్టిన సందర్భాన్ని గుర్తు చేశారు. నేటి తరం యువత ఆయన ఆశయాలను తెలుసుకొని ఆ దిశగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు.



ఆచార్య జయశంకర్ తన విద్యా జీవితం మొత్తాన్ని తెలంగాణ హక్కుల కోసం అంకితం చేసారని విద్యావేత్తగా, పరిశోధకుడిగా, ఉద్యమ నాయకుడిగా ఆయన చేసిన సేవలు ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన చూపిన మార్గంలో మనమంతా కలిసి నడవాలని అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని నామ తన సందేశంలో తెలిపారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
గురువారం-07- ఆగస్టు 2025




# రాహుల్ గాంధీకి బెయిల్ ఇచ్చిన జార్ఖండ్ కోర్టు

**రాంచీ:** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరీ చేసింది జార్ఖండ్కోర్టు. 2018లో కేంద్ర మంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ఇవాళ కోర్టు ముందు రాహుల్ గాంధీ హాజరయ్యారు. జార్ఖండ్ లోని వెస్ట్ సింగభుమ్ జిల్లాలో ఉన్న చైబాసా ఎంపీఎమ్మెల్యే కోర్టుకు ఆయన హాజరయ్యారు. ఇవాళ ఉదయం 10.55 నిమిషాలకు ఆయన కోర్టుకు వెళ్లారు. కేంద్ర మంత్రి షాపై వ్యాఖ్యలు చేసిన ఘటనలో ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి కేసు బుక్ చేశారు. వాస్తవానికి రాహుల్ గాంధీ జార?ండ్లో బుధవారం శిబూ సోరెన్ అంత్యక్రియల్లో పాల్గొనాల్సి ఉంది. రాంచీకి చేరుకున్న తర్వాత ఆయన వెళ్లాల్సిన హెలికాప్టర్ మొరాయించింది. దీంతో శిబూ సోరెన్ అంత్యక్రియలకు వెళ్లలేకపోయారు. కేంద్ర మంత్రి షాను అవమానించే రీతిలో రాహుల్ వ్యాఖ్యలు చేసినట్లు తన ఫిర్యాదులో ప్రతాప్కుమార్ పేర్కొన్నారు. ఈ కేసులో జూన్ 26వ తేదీన హాజరుకావాలని స్పెషల్కోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే జార?ండ్ హైకోర్టులో అభ్యర్ధన చేయడంతో కేసును ఆగస్టు 6వ తేదీకి బదిలీ చేశారు.

# తండ్రిపై ప్రేమతో.. అన్నను చంపేందుకు తెగించిన పోలీస్..

తండ్రిపై ప్రేమ ఆ పోలీసులో ప్రతీకార జ్వాలల్ని రగిల్చింది. నాన్న మరణానికి కారణమైన సోదరుడిని ప్రాణాలతో విడిచిపెట్టకూడదని పంతం పట్టాడు. రోజులు, నెలలు, సంవత్సరాలు గడిచిపోయాయి. అయినా, అతడి పగ పెరుగుతూ పోయిందే తప్ప తగ్గలేదు. ఇక వేచి చూసే ఓపిక అతడిలో నశించిపోయింది. జైల్లో ఉన్న అన్నను బయటకు రప్పించేందుకు పోలీస్ డిపార్ట్మెంట్లో పరిచయాలను వాడుకున్నాడు. తన చేతికి మట్టి అంటకుండా ఉండాలని ముందుగానే నేరస్థులకు కిరాయి ఇచ్చి డీల్ కుదుర్చుకున్నాడు. పథకం ప్రకారం, అన్న జైలు నుంచి పెరోల్పై బయటకు రాగానే సినిఫక్కీ తరహాలో మర్డర్ చేశాడు. కల్పన కంటే వాస్తవం ఇంకా భయంకరంగా ఉంటుందనేందుకు మధ్యప్రదేశ్లోని శివ్పురిలో జరిగిన ఈ హత్యోదంతమే నిదర్శనం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, 2017లో, రిటైర్డ్ పోలీస్ ఇన్స్పెక్టర్ హనుమాన్ సింగ్ తోమర్, అతడి పెద్ద కుమారుడు అజయ్ తుపాకీతో కాల్చి హత్య చేశాడు. ఈ ఘటనలో సింగ్ మరో



కుమారుడు భాను తోమర్ తృటిలో తప్పించుకున్నాడు. ఆ తర్వాత తల్లి, సోదరుడు సాక్ష్యం చెప్పడంతో.. అజయ్ కు కోర్టు జీవితఖైదు శిక్ష విధించింది. మరో పక్క కారుణ్య నియామకం ద్వారా పోలీసు ఉద్యోగంలో చేరిన భాను తోమర్ అజయ్ పై ప్రతీకారం తీర్చుకునేందుకు వేచి చూశాడు. గత నెలలో, 40 ఏళ్ల అజయ్ పెరోల్ పై జైలు నుంచి బయటకు వచ్చాడు. తొమ్మిది రోజుల తర్వాత, జూలై 23న, అతడు తన 17 ఏళ్ళ కొత్త స్నేహితురాలితో శివపురి నుండి గ్వాలియర్ కు కారులో ప్రయాణిస్తున్నాడు. అయితే, ఆ అమ్మాయి ఒక ద్రోహి అని అప్పుడు అజయ్ కు తెలియదు. కాసేపటి తర్వాత బాత్రూంకు వెళ్లాలంటూ ఆమె హైవేపై కారు ఆపించింది. ఆమె దిగి పక్కకు వెళ్లిపోయిన వెంటనే కొందరు దుండగులు కారును చుట్టుముట్టి అజయ్ పై బుల్లెట్ల వర్షం కురిపించారు.
అజయ్ కు పెరోల్ మంజూరు అయినప్పటి నుంచి హత్యకు నేరస్థులతో కలిసి కుట్ర పన్నాడు భాను తోమర్. ఇండోర్ జువైనల్ హోమ్ నుండి తప్పించుకున్న 17 ఏళ్ల అమ్మాయికి అజయ్ తో స్నేహం చేయమని చెప్పాడు. హత్య చేసేందుకు కుష్వాహా అనే కరుడుగట్టిన నేరస్థుడిని నియమించుకున్నాడు. అజయ్ హత్య కోసం లక్ష రూపాయలకు డీల్ కుదుర్చుకున్నాడు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం భాను ఇన్స్టాగ్రామ్ ద్వారా ధర్మేంద్ర అనే వ్యక్తితో సంప్రదింపులు జరిపాడు. సీసీటీవీ ఫుటేజీల పరిశీలనలో భాను చేసిన కుట్రను పోలీసులు గుర్తించారు. కుట్రలో భాగమైన ధర్మేంద్ర, భాను బంధువు మోనేష్ను పోలీసులు అరెస్టు చేశారు. యువతిని అదుపులోకి తీసుకున్నారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే, ప్రస్తుతం భాను తోమర్ బ్యాంకాక్ లో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. భానుని పట్టుకునేందుకు లుకవుట్ నోటీసులు జారీ చేశారు. కుటుంబంలో చెలరేగిన కలహాలే ఈ హత్యలకు దారితీశాయని పోలీసులు నిర్ధారించారు.

# అదుపుతప్పి నదిలో పడిపోయిన కారు..

**ముగ్గురు మృతి**

హిమాచల్ ప్రదేశ్ లో ప్రమాదం చోటు చేసుకుంది. సిమ్లా లో ఓ కారు అదుపుతప్పి నదిలోకి దూసుకెళ్లింది . ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిర్గావ్ ప్రాంతానికి చెందిన నలుగురు వ్యక్తులు కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో డ్రైవర్ కారుపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో కారు అదుపుతప్పి పబ్బర్ నదిలోకి పడిపోయింది. ఈ ప్రమాదంలో కారులోని ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతులను విశాల్ థాకూర్, అభ్య కందియాన్, హిమాన్షుగా గాయపడిన వ్యక్తిని హర్ష్ చౌహాన్గా గుర్తించారు. నది నుంచి మృతదేహాలను బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం సివిల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# ఒక పార్టీని టార్గెట్ చేస్తారా..

- **ఎంపీపై సుప్రీం అసహనం, రూ.10 లక్షల జరిమానా**

**న్యూఢిల్లీ:** ప్రభుత్వ పథకాలకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేరు వాడుకోవడంపై మద్రాసు హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు బుధవారంనాడు తోసిపుచ్చింది. ప్రభుత్వ పథకాల్లో సీఎం ఫోటోలను ఉపయోగించే విధాన్ని దేశమంతా అనుసరిస్తోందని, పిటిషనర్కు నిజంగానే అంత ఆందోళన ఉంటే ఒక పార్టీనే ఉద్దేశించి కాకుండా అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాలు చేయలేదని నిలదీసింది. 'మీ రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేయవద్దు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిటిషన్ వేసిన అన్నాడీఎంకే ఎంపీ సీవీ షణ్ముగంకు రూ.10 లక్షల జరిమానా విధించింది. 'విత్ యు స్టాలిన్' పేరుతో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాన్ని ఇటీవల మద్రాసు హైకోర్టులో షణ్ముగం సవాలు చేశారు. దీనిపై ప్రజా సంక్షేమ పథకాల్లో జీవించి ఉన్న నేతల పేర్లు వాడొద్దంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై సీజేఐ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. తమిళనాడు ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. రాజకీయ నేతల పేర్లతో ఉన్న పథకాలపై గతంలో ఇచ్చిన తీర్పుల్లో ఎలాంటి న్యాయపరమైన నిషేధాజ్ఞలు లేవన్నారు.

# హిమాచల్ ప్రదేశ్లో మెరుపు వరదలు..

- **రెస్క్యూటీమ్ డేరింగ్ ఆపరేషన్.. 400 మంది యాత్రికులు సురక్షితం..**

ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఈ వర్షాలకు హిల్ స్టేట్స్ అయిన హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి. నిన్న ఉత్తరకాశీ జిల్లాలో జలవిలయం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. హిమాచల్ రాష్ట్ర వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. టాంగ్లింగ్ ప్రాంతంలో కురిసిన వర్షం కారణంగా కిన్నెర్ కైలాష్ యాత్ర మార్గం లో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదల్లో వందలాది మంది యాత్రికులు పర్వత మార్గంలో చిక్కుకుపోయారు.సమాచారం అందుకున్న ఇండోటిబెటన్ బోర్డర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టారు. రోప్వే సాయంతో దాదాపు 413 మంది యాత్రికులను రక్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, రెండు రోజుల నుంచి హిమాచల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు చాలాచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ కారణంగా దాదాపు 450 రోడ్లను అధికారులు మూసివేశారు. ముఖ్యంగా మండి జిల్లా అత్యంత ప్రభావితమైంది. ఇక్కడ దాదాపు 295 రోడ్లు మూసుకుపోయాయి. ఇక సిమ్లాలోని చక్కీమోర్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన చండీగఢ్సిమ్లా జాతీయ రహదారిని అధికారులు మూసివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉనా, కాంగ్రా, మండి, సిర్మౌర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.



# తండ్రీ, కొడుకుల మధ్య గొడవ..

చెన్నై: తండ్రీ, ఇద్దరు కొడుకుల మధ్య గొడవ జరిగింది. వారు కొట్టుకుంటున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఒక పోలీస్ అధికారి అక్కడకు చేరుకున్నారు. తండ్రీ, కొడుకుల గొడవలో జోక్యం చేసుకున్నారు. అయితే ఆ ముగ్గురు కలిసి కొడవలితో ఆయనపై దాడి చేసి నరికి చంపారు. తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లాలో ఈ షాకింగ్ సంఘటన జరిగింది. ఉడుమల్పేట సమీపంలోని కుడిమంగళంలో అన్నాడీఎంకే ఎమ్మెల్యేకు చెందిన ప్రైవేట్ ఎస్టేట్ ఉన్నది. మూర్తి, అతడి ఇద్దరు కుమారులైన తంగపాండియన్, మణికంఠన్ అక్కడ పని చేస్తున్నారు. కాగా, సోమవారం రాత్రి మద్యం సేవించిన తండ్రీ కొడుకులు ఘర్షణపడ్డారు. వారు తీవ్రంగా కొట్టుకోవడంతో పోలీసులకు సమాచారం అందింది. దీంతో రాత్రివేళ గస్తీ విధుల్లో ఉన్న



ఎస్ఎస్ఐ షణ్ముగవేల్ పోలీస్ వాహనంలో అక్కడకు చేరుకున్నారు. తండ్రీ, కుమారుల మధ్య ఘర్షణను నివారించడానికి ఆయన జోక్యం చేసుకున్నారు. గాయపడిన తండ్రి మూర్తిని ఆసుపత్రికి తీసుకెళ్లడానికి అంబులెన్స్ ఏర్పాటు కోసం ప్రయత్నించారు.
మరోవైపు మూర్తి పెద్ద కుమారుడు తంగపాండియన్తో పోలీస్ అధికారి షణ్ముగవేల్ మాట్లాడుతున్నారు. ఇంతలో వెనుక వైపు నుంచి వచ్చిన చిన్న కుమారుడు మణికంఠన్ కొడవలితో ఆయనపై దాడి చేశాడు. ఆ తర్వాత తండ్రీ, పెద్ద కొడుకు కూడా పోలీస్ అధికారిని వెంటాడారు. ఆ ముగ్గురు కలిసి ఆయనను కొడవలితో నరికి చంపారు. ఇది చూసి పోలీస్ వాహనం డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాడు. దీంతో పరారీలో ఉన్న ముగ్గురు నిందితులను పట్టుకునేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. కాగా, పోలీస్ అధికారి షణ్ముగవేల్ హత్యపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సంతాపం తెలిపారు. కోటి ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఆ పోలీస్ అధికారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే అన్నాడీఎంకే ఎమ్మెల్యే ఎస్టేట్ వద్ద జరిగిన ఈ సంఘటనపై ఆ పార్టీ ఇంకా స్పందించలేదు.

# విమానాశ్రయాలకు ఉగ్రముప్పు.. హై అలర్ట్

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల భద్రతకు ముప్పు ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంపై అధికారులు అప్రమత్తమయ్యారు. అన్ని విమానాశ్రయాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ మధ్య ఉగ్రవాదులు, సంఘ వ్యతిరేక శక్తుల నుంచి ప్రమాదం ఉండవచ్చని ఇంటెలిజన్స్ వర్గాలు హెచ్చరికలు చేయడంతో కేంద్ర పౌర విమానయాన భద్రతా బ్యూరో అన్ని విమానాశ్రయాలకు ఆగస్టు 4న అడ్వయిజరీలు జారీ చేసింది. తక్షణం ఎయిర్ పోర్టుల భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించింది. ఎయిర్స్ట్రిప్ట్, హెలిప్యాడ్స్, ఫ్లైయింగ్ స్కూళ్లు, శిక్షణ సంస్థల్లో భద్రతను పటిష్టం చేయాలని సూచించింది.
టెర్మినల్స్, పార్కింగ్ ఏరియాలు, పెరీమీటర్ జోన్లు, ఇతర సున్నితమైన ప్రాంతాల్లో పెట్రోలింగ్ పెంచుతూ 24 గంటలూ అప్రమత్తతను పాటించాలని హెచ్చరించింది కేంద్ర పౌర విమానయాన భద్రతా బ్యూరో. అలాగే స్థానిక పోలీసుల సమన్వయంతో సిటీసైడ్ సెక్యూరిటీ చర్యలనూ ఎయిర్పోర్టులు చేపట్టాలని సూచించింది. అంతర్జాతీయ, దేశీయ మార్గాల్లో పంపే మెయిల్ పార్సిళ్లను క్షుణ్ణంగా సోదా చేయాలని, సిబ్బంది, కాంట్రాక్టర్లు, విజిటర్లను కూడా తనిఖీలు చేయాలని అప్రమత్తం చేసింది. అనుమానాస్పదంగా వ్యక్తులు, లగేజీ కనిపిస్తే



తక్షణమే సిబ్బంది దృష్టికి ప్రయాణికులు తీసుకువెళ్లాలని, సీసీటీవీ సిస్టమ్లతో నిరంతర నిఘా కొనసాగించాలని సూచించింది. ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలు, ప్రోటోకాల్స్ను సమీక్షించి, యాక్టివేట్ చేయాలని అడ్వయిజరీలో పేర్కొంది. ఎయిర్పోర్ట్ డైరెక్టర్లు తప్పనిసరిగా స్పెషల్ ఎయిర్లైన్ పాసింజర్ సర్వీస్ కమిటీ సమావేశాలు జరపాలని సూచించింది.

# కర్తవ్య భవన్ను ప్రారంభించిన మోదీ..

- **కీలక మంత్రిత్వ శాఖల కార్యాలయాలన్నీ ఒకేచోట**

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వ కీలక మంత్రిత్వ శాఖల కార్యాలయాలన్నింటినీ ఒక చోట చేర్చే 'కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ బిల్డింగ్స్'లో మొదటిదైన 'కర్తవ్య భవన్ 3' ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడిక్కడ ప్రారంభించారు. ఢిల్లీలోని అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల కార్యాలయాలు ఇక నుంచి ఇక్కడ నుంచే పనిచేయనున్నారు. ఈ తరహాలో 10 కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ బిల్డింగ్లు నిర్మించేందుకు కేంద్రం సంకల్పించింది.
ఢిల్లీలో వేర్వేరు చోట్ల ఉన్న ప్రభుత్వ మంత్రిత్వ శాఖల కార్యాలయాలను ఒకే చోటకు తీసుకురావడం ద్వారా పనిసామర్థ్యం, సమన్వయం పెరుగుతుందని కేంద్రం ఆలోచనగా ఉంది. ఇందులో భాగంగా మొదటి కర్తవ్య భవన్3ని ప్రధాని ప్రారంభించారు. హోం శాఖ, విదేశాంగ వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్ఎంఈ, డీఓపీటీ, పెట్రోలియం అండ్ నేచరల్ గ్యాస్, ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వయిజర్ కార్యాలయాలు ఇక్కడి నుంచి పనిచేయనున్నాయి. నార్త్, సౌత్ బ్లాక్లలో ఉన్న ఈ కార్యాలయాలు కర్యవ్య భవన్కు తరలి రానున్నాయి. రైసిన్ హిల్లో రెండు బ్లాక్లను భారతదేశ ఇతిహాస, ఆధునిక చరిత్రను ప్రతిబింబించే మ్యూజియంగా మార్చనున్నారు. ప్రస్తుతం పలు కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యాలయాలు పాతపడిన శాస్త్రి భవన్, క్రిషి భవన్, ఉద్యోగ్ భవన్, నిర్మాణ్ భవన్లలో నడుస్తున్నాయి. ఇవన్నీ 19501970 మధ్య నిర్మితమయ్యాయి. ఇవన్నీ నిర్మాణపరంగా కాలం చెల్లినవిగా ప్రభుత్వం భావిస్తోంది. ప్రత్యామ్నాయంగా సెంట్రల్ విస్టా రీడవలప్మెంట్ ప్రాజెక్టులో భాగంగా కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ (సీసీఎస్) కింద పది భవంతులు నిర్మించాలని కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటిలో 23 భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. అవి వచ్చే నెలలో పూర్తయ్యే అవకాశాలున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి 10 సీసీఎస్ భవనాల నిర్మాణం పూర్తికావాల్సి ఉంది.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## అప్పుడు జోక్యం చేసుకుంటా : చిరంజీవి

టాలీవుడ్ నిర్మాతలు మెగాస్టార్ చిరంజీవిని మంగళవారం కలిశారు. ప్రస్తుతం పరిశ్రమలో నెలకొన్న పరిస్థితులను.. ఫెడరేషన్ సభ్యులు షూటింగ్‌లను బంద్ చేయడం వల్ల తలెత్తిన సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో నిర్మాతలు చిరంజీవితో చర్చించిన విషయాలను, ఆయన స్పందనను మీడియాతో సి.కల్యాణ్ పంచుకున్నారు. ‘‘నిర్మాతలమందరం కలసి ప్రస్తుతం పరిశ్రమలో తలెత్తిన సమస్యను చిరంజీవికి వివరించాం. ‘ఈ విధంగా షూటింగ్స్ ఆగిపోవడం బాధాకరం. నిర్మాతల వెర్షన్‌ను విన్నాను. ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యుల వాదనలు కూడా విని తెలుసుకుంటాను. మరో రెండు మూడు రోజుల్లో పరిస్థితులు సద్దుమణుగుతాయేమో చూస్తాను. అప్పటికీ ఏ మార్పూ లేకుంటే నేను కలుగజేసుకుంటా’ అని చిరంజీవి చెప్పారు’ అని సి.కల్యాణ్ పేర్కొన్నారు.

## కార్మికులకు జీతాలు పెంచాలి : కోమటిరెడ్డి వెంకటరెడ్డి

సినీ కార్మికుల వేతన పెంపు విషయంలో కార్మికులకు మద్దతు పలికారు తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ‘కార్మికులకు జీతాలు పెంచాలి. ఢల్లీ పర్యటన తర్వాత కార్మికులతో నేను మాట్లాడుతాను. ఈ అంశాలని దిల్‌రాజుకు అప్పగించాం. కార్మికుల డిమాండ్లపై చర్చించి నిర్ణయం తీసుకోవాలి’ అని పేర్కొన్నారు.





## ఐటీ ఉద్యోగుల కంటే వారికే వేతనాలెక్కువ : ప్రసన్నకుమార్

ఫిల్మ్ ఫెడరేషన్ వేతన పెంపుపై నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్ స్పందించారు. ‘ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధులతో మూవీ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు చర్చించారు. ఛాంబర్‌తోనే ‘మా’ ముందుకు వెళ్తుందని తెలిపారు. పేద సినీ కార్మికులకు మేం ఎప్పుడూ అండగా ఉంటాము. ఐటీ ఉద్యోగుల కన్నా యూనియన్ కార్మికులకు జీతాలెక్కువ. మా కార్మికులతోనే పనిచేయాలి అని యూనియన్ వాళ్లు చెప్పడం తప్పు’ అని ప్రసన్నకుమార్ అన్నారు.

## సినీ కార్మికుడు రోజుకు 15 గంటలు పనిచేస్తాడు : వల్లభనేని అనిల్

‘యూనియన్ సభ్యులు కానివారితోనూ ఇకపై టాలీవుడ్ నిర్మాతలు పనిచేయించుకోవచ్చు’ అని ఫిల్మ్ ఛాంబర్ తీసుకున్న నిర్ణయంపై ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ స్పందించారు. ‘సినీ కార్మికుల్లో స్కిల్ లేకుంటే అంతర్జాతీయ స్థాయి సినిమాలు వచ్చేవా? ఇప్పుడేమో కార్మికులు వద్దు, కొత్తవారిని తీసుకువస్తామంటున్నారు. వేతన పెంపును ముందునుంచి అడుగుతూనే ఉన్నాం. సడన్‌గా బంద్ అని ఎప్పుడూ అనలేదు. అయినా, మేము అడిగినంత ఇచ్చేందుకు కొందరు నిర్మాతలు ముందుకు వచ్చారు.
బయటివారికంటే సినీ కార్మికులకు జీతాలెక్కువ అని అంటున్నారు. కానీ సినీ కార్మికుడు రోజుకు దాదాపు 15 గంటలు పనిచేస్తాడు. కార్మికుల వేతన సమస్యలపై చర్చిండానికి లేబర్ కమిషనర్ అదనపు కమిషనర్ గంగాధర్‌ను కలిశాం. ప్రొడ్యూసర్ కౌన్సిల్‌తో చర్చిస్తామని ఆయన తెలిపారు. రేపటితో సినిమా ఇండస్ట్రీలో నెలకొన్న సందిగ్ధతలు తొలగిపోతాయి అని ఆశిస్తున్నాం’ అని పేర్కొన్నారు.





# గందరగోళంలో సినీ పరిశ్రమ..!

- చిరంజీవి ఇంటికి చేరిన పంచాయితీ
- సినీ కార్మికుల వేతనాలు పెంచాలి..

తెలుగు సినీ ఇండస్ట్రీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు 30శాతం పెంచాలని తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు కోరారు. కార్మికుల వేతనాలు పెంచాలని ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కె.అమ్మరాజు, కోశాధికారి అలెంగ్జాడర్లు మంగళవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని కార్మిక శాఖ కార్యాలయంలో అదనపు కార్మిక కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్‌తో కలిసి చర్చలు జరిపారు. వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడారు. ఫిల్మ్ ఇండస్ట్రీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు మూడు సంవత్సరాలుగా పెంచలేదని తెలిపారు. మూడు సంవత్సరాలకు గాను 30శాతం పెంచాలని, సంవత్సరానికి 10శాతం చొప్పన పెంచాలని కోరడం జరిగిందని వారు తెలిపారు. సినీ కార్మికులు ప్రతి రోజూ 18గంటలకు పైగా పనిచేస్తున్నారని, దానికి తగ్గట్లు వేతనాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 20వేలకు పైగా ఉన్న కార్మికులు పనికి తగట్టు వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. సినిమా నిర్మించడంలో కీలకంగా పనిచేస్తున్న కార్మికులు, ఆర్థిక సమస్యల వల్ల.. కుటుంబంతో కలిసి తాము పని చేసిన సినిమాను కూడా చూడలేని పరిస్థితి నెలకొందన్నారు. తమ సమస్యలను అదనపు కమిషనర్ ఇ.గంగాధర్ దృష్టికి తీసుకెళ్లాగా ఆయన నిర్మాతల అసోసియేషన్ నాయకులతో మాట్లాడి, బుధవారం ఆ విషయాలను వెల్లడి చేస్తామని హామీ ఇచ్చారు.

**తగ్గేదేలే అంటున్న నిర్మాతలు :** ఇక నిర్మాతలు కూడా ఈ విషయంలో తగ్గేదేలేదు అంటున్నారు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు ఫిల్మ్‌ఛాంబర్‌తో మంగళవారం భేటీ కావడం ఆసక్తిగా మారింది. ఛాంబర్ నిర్ణయమే ‘మా’ నిర్ణయం అంటూ నిర్మాతలకు ఆయన సంఘీభావం తెలిపారని పలువురు నిర్మాతలు తెలియజేశారు. 30శాతం వేతనాలు పెంచడం సాధ్యం కాదని, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని, ఐటీ ఉద్యోగుల కంటే యూనియన్ కార్మికుల జీతాలే అధికమని, షూటింగులకు ఫెడరేషన్ సహకరించని పక్షంలో ఔత్సాహికులకు అవకాశాలివ్వడానికి సిద్ధంగా ఉన్నామని టీఎఫ్‌సీసీ స్పష్టం చేసింది. ఇప్పటికే నిపుణుల సిబ్బంది కోసం అప్లికేషన్స్ కూడా తీసుకుంటున్నారని సమాచారం. మరోవైపు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌కి కూడా పలు కార్మిక సంఘాలు మద్దతు తెలియజేస్తున్నాయి. రెండోరోజు కూడా సమ్మె కొనసాగడంతో సినీ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో పరిస్థితుల్ని చక్కదిద్దేందుకు జరుగుతున్న ప్రయత్నాలన్నీ విఫలం అవుతున్నాయి. ఫిల్మ్‌ఛాంబర్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ నిర్ణయాల మధ్య సాధారణ సినీకార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

**చిరంజీవి ఇంటికి చేరిన పంచాయితీ :** ఓ పక్క కార్మిక సంఘాలు లేబర్ కమిషనర్ గంగాధర్‌ని కలవగా, మరోపక్క అగ్ర నటుడు చిరంజీవితో నిర్మాతలు సమావేశమయ్యారు. అల్లు అరవింద్, సి.కల్యాణ్ సుప్రియ యార్లగడ్డ, యలమంచిలి రవిశంకర్ తదితర నిర్మాతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. నిర్మాతల సమస్యలు విన్న చిరంజీవి.. కార్మికుల వెర్షన్ కూడా విని నిర్ణయం తీసుకుంటానని నిర్మాతలతో అన్నారట. రెండుమూడు రోజుల్లో పరిస్థితి చక్కబడని పక్షంలో తాను జోక్యం చేసుకుంటానని నిర్మాతలకు చిరంజీవి హామీ ఇచ్చారట.

## సు ఫ్రమ్ సో నవ్వుల హంగామా



కర్ణాటకలో విమర్శకుల ప్రశంసలందుకోవడంతోపాటు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించిన చిత్రం ‘సు ఫ్రమ్ సో’. ఈ సినిమాను అదే పేరుతో ప్రతిష్ఠాత్మక మైత్రీమూవీమేకర్స్ తెలుగులో విడుదల చేస్తున్నది. ఈ నెల 8న విడుదల కానున్న ఈ సినిమాలో షనీల్ గౌతమ్, జె.పి.తుమినాడ్, సంధ్య అరకెరె, ప్రకాష్ కె.తుమినాడ్, దీపక్ పనాజే, మైమ్ రాందాస్ ముఖ్య పాత్రధారులు. జె.పి. తుమినాడ్ దర్శకుడు. శశిధర్‌శెట్టి బరోడా, రవిరాయ్ కలసా, రాజ్ బి.శెట్టి నిర్మాతలు. ప్రమోషన్‌లో భాగంగా మంగళవారం ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఆద్యంతం వినోదాత్మకంగా ట్రైలర్ సాగింది. ‘గ్రామీణ జానపద కథలు, మూఢ నమ్మకాలు మిళితమైన వినోదాత్మక ప్రయాణమే ‘సు ఫ్రమ్ సో’. ఓ పల్లెటూరిలో జరుగుతున్న విచిత్ర సంఘటనల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఓ వ్యక్తి ఆలోచన ఆ ఊరును గందరగోళంలోకి నెడుతుంది. ఆ తర్వాత నవ్వుల హంగామా మొదలవుతుంది.’ అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: ఎస్.చంద్రశేఖరన్, సంగీతం: సుమేద్.కె, నేపథ్య సంగీతం: సందీప్ తులసీదాస్.

## బార్బరిక్ లాంటి పాత్రలు మరిన్ని చేయాలనుంది

‘ఓ విభిన్నమైన సినిమా ‘త్రిబాణధారి బార్బరిక్’. ఈ సినిమాకు కథే హీరో. ఇక పాత్రధారులంతా ఎవరికి వాళ్లే మెయిన్‌గా ఫీలవ్వొచ్చు. అలాంటి భిన్నమైన కాన్సెప్ట్ ఇది. డబ్బింగ్ చెప్పేటప్పుడు ఇతర సీన్లను కూడా అడిగి చూశాను. దర్శకుడు, డీవోపీ కలిసి కెమెరా యాంగిల్స్‌తోనే సస్పెన్స్ క్రియేట్ చేశారు.‘బార్బరిక్’ లాంటి మంచి పాత్రలు మరిన్ని చేయాలని ఆశిస్తున్నా. నా మిత్రుడు చిరంజీవి పుట్టినరోజైన ఆగస్ట్ 22న ఈ చిత్రం విడుదల కావడం చాలా ఆనందంగా ఉంది.’ అని అగ్ర నటుడు సత్యరాజ్ అన్నారు. ఆయన ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం ‘త్రిబాణధారి బార్బరిక్’. వశిష్ట ఎన్.సింహా, సత్యం రాజేష్, ఉదయభాను, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ ముఖ్య పాత్రధారులు. మోహన్ శ్రీవత్స దర్శకుడు. అగ్ర దర్శకుడు మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ పతాకంపై విజయ్‌పాల్‌రెడ్డి అడిసెల నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 22న చిరంజీవి పుట్టినరోజు కానుకగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సత్యరాజ్ మాట్లాడారు. ఈ చిత్రంలో నటించినందుకు నటుడు వశిష్ట ఎన్.సింహా, నటి ఉదయభాను, సాంచీరాయ్ ఆనందం వెలిబుచ్చారు. కమిట్మెంట్‌తో ఈ సినిమా చేశానని, కంటెంట్ ఉన్న సినిమా ఇదని దర్శకుడు చెప్పారు. ఇంకా నిర్మాత విజయ్‌పాల్‌రెడ్డి, క్రాంతి కిరణ్, చైల్డ్ ఆర్టిస్టులు కార్తికేయ, మేఘన, డీవోపీ కుశేందర్ రమేశ్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజేష్, కొరియోగ్రాఫర్ ఈశ్వర్ కూడా మాట్లాడారు.



# అందమైన చందమామలా మెరిసిపోతున్న ఆషికా



ఇండస్ట్రీలో మెగా ఫ్యాన్స్ మొత్తం ఎదురుచూస్తున్న సినిమాల్లో విశ్వంభర ఒకటి. మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు వశిష్ట దర్శకత్వం వహిస్తున్నాడు. బింబిసార సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్న వశిష్ట కు చిరు మెగా చాన్స్ ఇచ్చాడు.దీంతో ఆ ఛాన్స్ ను సద్వినియోగం చేసుకొనే పనిలో పడ్డాడు ఈ కుర్ర డైరెక్టర్. ఇక మొట్ట మొదటిసారి చిరు సినిమాను యూవీ క్రియేషన్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. ఈ సినిమాలో చిరు సరసన త్రిష హీరోయిన్ గా నటిస్తుంది.ఇప్పటికే వీరిద్దరి కాంబోలో స్టాలిన్ సినిమా వచ్చింది. దీంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశానికి తాకాయి. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. త్రిష తో పాటు విశ్వంభరలో మరో హాట్ బ్యూటీ కూడా నటిస్తుంది. ఆమె ఆషికా రంగనాథన్. నా సామీ రంగ సినిమాలో నాగ్ సరసన నటించి విమర్శకుల ప్రశంసలను సైతం దక్కించుకున్న ఆషికా ఆ తరువాత అడపదడపా సినిమాల్లో కనిపిస్తూ వచ్చింది. ఇక చివరగా ఈ ముద్దుగుమ్మ మెగా ఛాన్స్ పట్టేసింది. విశ్వంభరలో ఆషికా ఒక కీలక పాత్రలో నటిస్తోంది. అంటే సెకండ్ హీరోయిన్ గా చిరు సరసన నటించే ఛాన్స్ అనే చెప్పుకొస్తున్నారు. నేడు ఆషికా పుట్టినరోజు కావడంతో ఆమెకు బర్త్ డే విషెస్ తెలుపుతూ న్యూ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో నిండైన చందమామలా లంగా ఓణీ వేసుకొని అచ్చ తెలుగు ఆడపడుచులా కనిపించింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఈ సినిమా ఆషికాకు మంచి పేరు వస్తుందనే ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ మౌనీ రాయ్ ఒక ఐటెంసాంగ్ లో నటిస్తోంది. ఈ సినిమాపై మెగా అభిమానులు భారీ అంచనాలను పెట్టుకున్నారు. త్వరలోనే విశ్వంభర ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఈ సినిమాతో ఆషికా ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.


# టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమాకు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ గ్రీన్ సిగ్నల్..!



కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్, ఫతేహ్ సినిమాలతోపాటు చాలా ప్రాజెక్టుల్లో మెరిసింది శ్రీలంకన్ బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండేజ్. ఈ భామ ఫీ మేల్ సెంట్రిక్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఓ వైపు అందాలను ఆరబోస్తూనే.. మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రలను చేస్తూ సిల్వర్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్న బాలీవుడ్ భామల్లో ఒకరు జాక్వెలిన్ ఫెర్నాండేజ్. ఈ శ్రీలంకన్ బ్యూటీ కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్, ఫతేహ్ సినిమాలతోపాటు చాలా ప్రాజెక్టుల్లో మెరిసింది. ఈ భామ ఫీ మేల్ సెంట్రిక్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. జాక్వెలిన్ ఫెర్నాండేజ్ టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమా చేసేందుకు రెడీ అయిందన్న వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. పేపర్ బాయ్, అరి సినిమాలతో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వీ జయశంకర్. ఈ డైరెక్టర్ ఓ స్క్రిప్ట్‌ను జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌కు వివరించగా.. కథనం, తన పాత్ర నచ్చడంతో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వెంటనే సినిమాకు ఓకే చెప్పిందని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ వీఎఫ్ఎక్స్ ఎలిమెంట్స్‌తో డిజైన్ చేసిన స్క్రిప్ట్ ప్రేక్షకులను సరికొత్త అనుభూతిని అందించడం పక్కా నట. అంతేకాదు మేకర్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. తాజా టాక్ ప్రకారం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రాబోతున్నట్టు సమాచారం. డైరెక్టర్ జయశంకర్ స్క్రిప్ట్‌కు ఫైనల్ టచ్ ఇచ్చే పనిలో బిజీగా ఉన్నాడని.. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే త్వరలోనే సెట్స్‌పైకి తీసుకెళ్లడం ఖాయమని ఇన్‌సైడ్ టాక్. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఇదివరకెన్నడూ చూడని నయా అవతార్‌లో కనిపించబోతుందట.

# ఓలే ఓలే గుంటా.. నీ ఒళ్లోకొచ్చీ పంటా..

అగ్ర హీరో రవితేజ 75వ సినిమా ‘మాస్ జాతర’ ఈ నెల 27న విడుదల కానున్న విషయం తెలిసిందే. రచయిత భాను భోగవరపుని దర్శకుడిగా పరిచయం చేస్తూ సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఆడియన్స్‌లో అంచనాలు భారీగానే ఉన్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ఈ సినిమా ప్రమోషన్‌ని మేకర్స్ వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ఈ సినిమా నుంచి రెండో పాటను మంగళవారం విడుదల చేశారు. ‘ఓలే ఓలే గుంటా.. నీ అయ్య కాడ ఉంటా.. నీయమ్మ కాడ తింటా.. నీ ఒళ్లొకొచ్చీ పంటా..’ అంటూ సాగే ఈ ఊరమాస్ గీతాన్ని భాస్కర్ యాదవ్ రాయగా, భీమ్స్ సిసిరోలియో స్వరపరిచారు. రోహిణి సోరట్ ఆలపించారు. థియేటర్లలో ప్రేక్షకులతో సెప్పులు వేయించేలా మంచి మాస్ బీట్‌తో ఈ పాట సాగింది. రవితేజ, శ్రీలీల జోడి ఈ పాటతో మాస్‌ని మరోసారి ఆకట్టుకుంటుందని, ఇద్దరూ పోటాపోటీగా నర్తించి పాటను మరోస్థాయిలో నిలబెట్టారని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి మాటలు: నందు సవిరిగాన, కెమెరా: విధు అయ్యన్న, సమర్పణ: శ్రీకర స్టూడియోస్, నిర్మాణం: సితార ఎంటైర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in